

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

శుక్రవారం సెప్టెంబర్ 13 , 2024 | www.navatelangana.com

















ఉమ్మడి నల్లగొండ జిల్లాతో..

ఏచూరికి ఆత్మీయ అనుబంధం



నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) అఖిలభారత జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో సీతారాం ఏచూరికి ఆత్మీయ అనుబంధం ఉంది. సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్నారు. అదేకుండా ఏచూరికి మిర్యాలగూడతో ప్రత్యే అనుబంధం ఉన్నది. మిర్యాలగూడకు అనేకసార్లు జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో వచ్చారు. 2003లో డిసెంబర్ 1న సీపీఐ(ఎం) మిర్యాలగూడ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చారు. 2004, 2009, 2014, 2018,2023 అసెంబ్లీ ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ ప్రచారంలో పాల్గొన్నారు. 2022 సెప్టెంబర్ 17న మిర్యాలగూడలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా హాజరయ్యారు. అనేక కార్యక్రమాలలో సీతారాం ఏచూరి హాజరయ్యారు. ఏచూరిరి నల్లగొండతో ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని, భక్తులు పుణ్యక్షేత్రాలు సందర్శించడం ఎలాగో కమ్యూనిస్టు అనే వారు జీవితంలో ఒక్కసారైనా నల్లగొండను సందర్శించాలని ప్రతిసారి చెబుతుండేవారని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి సుధాకర్ రెడ్డి గుర్తుచేశారు. ఏచూరికి ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలతో మంచి అనుబంధ ఉంది. తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కలిగిన నల్లగొండ లో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రోత్సహించే వారు. ఆయన మృతి పట్ల నాయకులు , కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర దిగ్భ్రాంతి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామికశక్తులకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగాసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు అంచలంచెలుగా ఎదిగిన సీతారాం ఏచూరి పోరాట జీవితాన్ని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ తీరును ఆమె ఎదుటే విమర్శించిన దిశాలి ఏచూరి అని ప్రధాని ఇందిరా ఆహ్వానించినా ఆమె కార్యాలయంకు వెళ్లకుండా ప్రధానినే విద్యార్థుల నడుమకు తీసుకొచ్చిన నాటి నుంచి ప్రతి పోరాటంలోనూ ఏచూరి క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. తన పోరాట పటిమ, వివిధ అంశాలలో అపరిమిత అవగాహనతో, వాగ్దాటితో భారత జాతీయ రాజకీయాల్లో ఓ కీలక నేతగా ఎదగడమే కాక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడు ఏచూరి అన్నారు. తనదైన శైలిలో యూపీఏ-1 లో కామన్ మినిమమ్ ప్రోగ్రాం తయారీలో.. నిర్వహణ కమిటీలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాజ్యసభ సభ్యులుగా పలుస్టాడింగ్ కమిటీలకు సభ్యులుగా ఉన్నారన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు, ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణ, రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక విలువలను కాపాడాలని కోరుతూ ప్రతిపక్షపార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటులో కీలకపాత్ర పోషించారన్నారు. ఐక్యరాజ్యసమితి వేదికపైనా తన వాణిని వినిపించారని అంతటి మార్క్సిస్ట్ మేధావిని కోల్పోవడం పార్టీకి, వామపక్ష ఉద్యమానికి పూడ్చలేని లోటన్నారు. ఏచూరికి నల్లగొండతో ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని భక్తులు పుణ్యక్షేత్రాలు సందర్శించడం ఎలాగో కమ్యూనిస్టు అనే వారు జీవితంలో ఒక్కసారైనా నల్లగొండ ను సందర్శించాలని ప్రతిసారి చెబుతుండేవారని సుధాకర్ రెడ్డి గుర్తుచేశారు. 1997, 2019లో నల్లగొండలో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభల్లో వివిద సందర్భాలలో నిర్వహించిన పోరాటాలలో సీతారాం ఏచూరీ స్వయంగా పాల్గొన్నారని తెలిపారు. 1994, 1996, 1999, 2004, 2009, 2014, 2018, 2019, 2023లలో జరిగిన ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో జిల్లాలో పలు ప్రాంతాల్లో పాల్గొన్నారు. 2015లో తెలంగాణా సమగ్రాభివృద్ధి, బీసీ సబ్‌ప్లాన్, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నల్లగొండలో జరిగిన బహిరంగసభలో ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన మొదటి బహిరంగసభ అని అన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు శ్రేణులకు, ప్రజాస్వామిక శక్తులు, వామపక్షవాదులకు, అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ తీవ్ర సంతాపం, కుటుంబసభ్యులకు ప్రగాడసానుభూతిని ప్రకటిస్తుందన్నారు. ఈ సంతాపసభలో ఆ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, ఎండి.సలీం, పి.నర్సిరెడ్డి, గంజి మురళీదర్, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, సైదులు, అనంతుల శంకరయ్య, పరిపూర్ణచారి, మన్నెం బిక్షం. వెంకటేశం, నర్సింహా, కృష్ణారెడ్డి, సరోజ,సాజిద్, మహబూబ్ అలి, ఆశోక్, జానయ్య నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



దుర్వాసనతో

చదువుకోలేం

- పాఠశాల నుండి వెళ్లిపోయిన విద్యార్థులు
- కోళ్ల ఫామ్‌ను తొలగించాలని ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా
- దేవరకొండ మోడల్ స్కూల్లో సంఘటన

నవతెలంగాణ-దేవరకొండ


పాఠశాల ప్రక్కన ఉన్న కోళ్ల ఫామ్ దుర్వాసనతో తాము చదువుకోలేమని ,పాఠశాల నుండి విద్యార్థులు వెళ్లిపోయిన సంఘటన గురువారం దేవరకొండ మోడల్ స్కూల్లో చోటుచేసుకుంది. గురువారం పాఠశాల విద్యార్థులు ఎంఈఓ, ఎంఆర్ఓ ఎంపీడీవో లతోపాటు పై అధికారులకు వినతి పత్రాలు అందజేసి



స్వచ్ఛందంగా పాఠశాల నుంచి వారి ఇండ్లలోకి వెళ్ళిపోయారు. దేవరకొండ పట్టణ శివారు పెంచికల్ పహాడ్ లోని మోడల్ స్కూల్లో 540 మంది ఇంటర్మీడియట్, హైస్కూల్ విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల సమీపంలో పట్టా భూమిలో స్థల యజమాని గత సంవత్సరం కోళ్ల ఫామ్ ఏర్పాటు చేశాడు. దీనివల్ల పాఠశాలలోకి దుర్వాసన రావడం వల్ల విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం పాలై వాంతులు విరోచనాలు గురవుతున్నారని కోళ్ల ఫారం తొలగించాలని పలుమార్లు కోళ్ల ఫామ్ యాజమానికి తెలియపరిచినప్పటికీ పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆరోపించారు. దుర్వాసన వల్ల హాస్టల్లో అన్నం తినలేక, ఉండలేక , చదువుకోలేక ఇబ్బందుల గురవుతున్నామని వాపోయారు. పాఠశాల సమీపంలోని కోళ్ల ఫామ్ తొలగిస్తేనే పాఠశాలకు వస్తామని పై అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి మా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పై అధికారులకు తెలియపరచాం :ప్రిన్సిపాల్

మోడల్ స్కూల్ సమీపంలో చేపట్టిన కోళ్ల ఫామ్ తొలగించాలని గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి .సువర్ణ తెలిపారు. గురువారం తీవ్రమైన దుర్వాసన రావడంతో విద్యార్థులు పాఠశాల లో ఉండలేక హాస్టల్ పిల్లలు మినహాయించి మిగిలిన వారందరూ తమ ఇళ్లల్లోకి వెళ్లిపోయారని తెలిపారు. ఆర్డీఓ ,ఎంఈఓ, తహసీల్దార్, ఎంపీడీవో అధికారులకు విద్యార్థులు స్వయంగా వినతి పత్రాలు అందజేశారన్నారు. ఈ విషయం ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.



కోళ్ల ఫామ్ తొలగించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

దేవరకొండ ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న కోళ్ల ఫామ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బూడిగ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల పక్కనే కోళ్ల ఫామ్ ఏర్పాటు చేయడం దుర్వాసనతో పాఠశాలలో ,హాస్టల్లో ఉండలేకపోతున్నారన్నారు. ఆదర్శ పాఠశాల సమీపంలో గిరిజన గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాల కూడా ఉన్నాయన్నారు. వర్షాల వల్ల దుర్వాసన మరింత పెరిగి విద్యార్థులను అనారోగ్యాలకు గురి చేస్తున్నాయన్నారు. కోళ్ల ఫామ్ తొలగించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, అర్జున్, మైథిలి ,శివాని ,భాగ్య ,పల్లవి, శ్రావణి ,మేఘన, మౌనిక ,అనూష ,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి జోహార్లు



మిర్యాలగూడ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల గురువారం స్థానిక ఆ పార్టీకార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ బాల్యం దశ నుండే కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగారన్నారు జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్పారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యుడుగా ఉండి పేద ప్రజల సమస్యలపై పార్లమెంట్లో గలమెత్తిన నాయకుడు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా. మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు,శశిధర్ రెడ్డి, తిరుపతి రాంమ్మూర్తి,ఎండి అంజాద్, ఆయూబ్, గాదె పద్మ, గోవర్ధనా, కోడిరెక్క మల్లయ్య, పల్లా బిక్షం, నాగేందర్, అరుణ, మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, ఆకారపు రాములు, వజీర్, బాషా తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

ఏచూరి మరణం పార్టీకి తీరని లోటు

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నకిరేకల్: సీపీఐ(ఎం) అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామికశక్తులకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. గురువారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో సీతారాం ఏచూరీ సంతాపసభను నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమం నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు అంచలంచెలుగా ఎదిగిన ఏచూరీ పోరాట జీవితాన్ని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో నాటి నుంచి ప్రతి పోరాటంలోనూ ఏచూరీ క్రీయాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. ఈ సభలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు బచ్చుపల్లి ప్రకాశరావు, యానాల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, ఆకుల భాస్కర్, ఒంటెపాక కృష్ణ, నాగయ్య, స్వరూప, బుచ్చి రాములు, వెంకన్న పాల్గొన్నారు.

సీతారం ఏచూరి లేని లోటు తీర్చలేనిది

శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్గొండ కలెక్టరేట్ : సీపీఐ(ఎం)జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపట్ల తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజ్య సభ ఎంపీగా, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఆయన ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని పేర్కొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిన్నపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి సంతాపం తెలిపారు.

వ్యకాస ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొజ్జ చిన్న వెంకులు, నారి ఐలయ్య లు సంతాపం తెలిపారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండ శ్రీశైలం లు సంతాపం తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంభంపాటి శంకర్ లు సంతాపం తెలిపారు.


ఏచూరి మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు

క్లాక్‌టవర్ : సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారామ్ ఏచూరి మరణం కమ్యూనిస్టులకు తీరని లోటు



క్లాక్‌టవర్

అని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి.సలీం అన్నారు. గురువారం సుందరయ్య భవన్లో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ వారి మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. వారు ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేద ప్రజల హక్కుల కోసం అనేక ఉద్యమాలను రూపొందించిన మహా మేధావి అని కొనియాడారు.వారితో నల్గొండ పట్టణానికి ఎంతో అనుబంధం ఉందని అనేక సభలు ఎన్నికలు సందర్భంగా వచ్చినప్పుడు తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర కలిగిన నల్లగొండ లో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రోత్సహించే వారిని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య ,సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, గాదే నరసింహ ,భూతం అరుణ, చలివోజు సైదాచారి, నరేష్, సాజిద్ అలీ, మన్నె శంకర్, కోట సైదులు, రాము, కునుకుంట్ల ఉమారాణి, విష్ణుమూర్తి, శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల

చిట్యాల : సీపీఐ(ఎం)జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం వామపక్ష ఉద్యమానికి, కార్మిక, కర్షక పోరాటాలకు తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ,అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ చౌరస్తాలో గురువారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ మండల నాయకులు ఎస్ కె షరీఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు అంజి రెడ్డి,బి.యస్.పి నాయకులు గ్యార మారయ్య,సిపిఎం మండల నాయకులు అక్కనపెల్లి నాగయ్య, గుడిసె లక్ష్మీనారాయణ ,కల్లూరి కుమారస్వామి, ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏళ్ల మారయ్య, బొడ్డు బాబురావు, లింగస్వామి ఎల్లేష్, వెంకట్ రెడ్డి ,కందగట్ల గణేష్, గట్టయ్య ,అర్జున్, రమేష్, కిరణ్ , పెర్కా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరికి గురువారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య , మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య ఓ యాదగిరి, ఎం పర్వతరెడ్డి, నల్ల శ్రీను, ఖమ్మంపాటి అంజి, ఎండి రహీం, మహమ్మద్ ఇక్బాల్ వలి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : సీపీఐ(ఎం) జనరల్ సెక్రటరీ సీతారామ్ ఏచూరి మృతిపట్ల ఆ పార్టీ మండల కార్యదర్శి మొగుదాలా వెంకటేశం గౌడ్, సహాయ కార్యదర్శి జర్రిపోతుల ధనంజయ గౌడ్ సంతాపం ప్రకటించారు.



చండూరు

గురువారం స్థానిక చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిటిమల లింగయ్య, సాయం కృష్ణయ్య. బొమ్మరబోని అశోక్ , సాయం నగేష్,,పిట్టల వెంకన్న,బొమ్మర గోని సుమన్.సైదులు,వెంకన్న, సాయం భిక్షం. పిట్టల అంజి, తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సమాజానికి, వామపక్ష ఉద్యమ పార్టీ కి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఏచూరి సీతారాం చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.

ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించన్న మంత్రి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈనెల 17న ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్ల పై గురువారం ఆయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కేంద్రం మొదలుకొని, గ్రామపంచాయతీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 17వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, పోలీసు గౌరవ వందనం తో పాటు, జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవానికి పోలీస్ పరేడ్ మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. . వేడుకలకు హాజరయ్యే వారందరికీ సీటింగ్ ఏర్పాట్ల తో పాటు, తాగునీరు, టెంట్లు, శానిటేషన్, ఇతర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ మైదానంలో ప్రజాపాలన దినోత్సవ నిర్వహణకు



అవసరమైన ఏర్పాట్లతో పాటు, పోలీసు గౌరవ వందనానికి,అలాగే బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒకరిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేస్తామని వెల్లడించారు. ఈ టెలికాన్ఫరెన్స్ కు జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

అర్హత కలిగిన ప్రతి రైతుకూ రుణమాఫీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

అర్హత కలిగిన ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని రాయినిపాలెం, జాల్‌బాయితండా గ్రామాల్లో రుణమాఫీకి సంబంధించి కుటుంబసభ్యుల నిర్ధారణను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దన్నారు. రైతులు తమ వద్ద ఉన్న పత్రాలను గ్రామాలకు వచ్చే వ్యవసాయాధికారులకు అందుబాటులో ఉంది పాత్రలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సైదానాయక్, ఏఈవో ఆఫ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



నవతెలంగాణ-మఠంపల్లి

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ అన్నారు. గురువారం విమల తండాలో జరిగిన శాఖ మహాసభలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు, విశ్వజరాలకు బారిన పడ్డ పేదలకు ప్రభుత్వమే వైద్యం అందించాలి కోరారు. గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా భూక్య నరసింహా నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భూక్య కేశ్య భూక్య చింగ్ల, బి లింగయ్య, బి చందు, బీ సీను, బి రవి, నాగమణి, సాయమ్మ లింగయ్య, వినోద్, రాణి తులసి, అంజ, రాజు, ఉపేందర్ పాడిచెట్టి రాము పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం



నవతెలంగాణ-కోదాడటౌన్

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని కోదాడ మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, రమేష్, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డిలు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం సందర్భంగా కమిటీ సభ్యులు 31 కిలోల స్వామి వారి లడ్డును వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో గుడుగుంట్ల రఘునాథ్, సాయి వాసునారాయణలు 35,023 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, గట్ల కోటేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాన్వసింగ్ అసోసియేషన్ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి,ఉపాధ్యక్షులు ఆగిర్ మధు, సెక్రటరీ కొత్త రాజారావు, కార్యదర్శి తెల్లూరి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి అప్పన సతీష్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరికి నివాళులు



నవతెలంగాణ-సూర్యాపేట

- మల్లు నాగార్జున రెడ్డి,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరీ మరణం జాతీయ అంతర్జాతీయ వామ పక్ష ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సీతారామ్ ఏచూరీ అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం సాయంత్రం స్థానిక యం.వి.ఎన్ భవన్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. విద్యార్థి ఉద్యమం నుండి ఉవ్వెత్తున లేచిన విప్లవ కెరటం సీతారామ్ ఏచూరీ అని కొనియాడారు. 1990లో వచ్చిన నూతన ఆర్థిక విధానాల ఫలితంగా సోవియట్ యూనియన్ కూలిపోయిన తర్వాత కమ్యూనిస్టు శ్రేణులు ప్రపంచ వ్యాపితంగా అయోమయంలో ఉన్న సందర్భంగా అంతర్జాతీయ కమ్యూనిస్టులందరిని ఒక తాటి మీదకు తెచ్చి పశ్చిమ బెంగాల్‌లో అంతర్జాతీయ సదస్సును నిర్వహించడములో ఏచూరీ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెసేతర, బీజేపీ యేతర వామ పక్ష, లౌకికపార్టీలతో పొత్తులు కుదిర్చి బీజేపీ బలాన్ని తగ్గించే విషయంలో ఏచూరీ పాత్ర మరువలేనిదన్నారు. దేశంలో వస్తున్న నయ ఉదార వాద విధానాలు అరికట్టి లౌకిక ప్రత్యామ్నాయాన్ని నిలబెట్టే సమయంలో ఏచూరీ మరణం ప్రజలను కదిలించిందన్నారు. సంతాప సూచకంగా జిల్లా వ్యాప్తంగా సంతాప సభలు నిర్వహించాలని నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్, దండ వెంకట రెడ్డి,శేఖర్, సైదమ్మ, శ్రీకాంత్, నర్సింహా రావు, జ్యోతి, శంకర్‌రెడ్డి, రజిత, పులుసు సత్యం, చినపంగి నర్సయ్య, ఎం రాంబాబు, సాయి కుమార్,శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్, ఎల్లయ్య, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల గురువారం మండల కేంద్రంలో



తిరుమలగిరి...

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులకు కొలిశెట్టి యాదగిరిరావులు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి మృతి పార్టీకి తీరని లోటన్నారు ఈ కార్యక్రమంలో



మునగాల...

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం కందాల శంకర్‌రెడ్డి శ్రీను గజ్జల శ్రీనివాస్‌రెడ్డి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

మోతే : సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దేశానికి చేసిన సేవలు మరవలేనివని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు ఆవేదన వ్యక్తం చేశారు గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1974 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐలో చేరిన ఏచూరి 1977-78 సంవత్సరంలో మూడుసార్లు జేఎన్టీయూ అధ్యక్షునిగా ఎన్నికయ్యారన్నారు. ఎస్ఎఫ్ఐ అఖిలభారత జాయింట్ సెక్రెటరీగా ,1984 సంవత్సరంలో పార్టీ కేంద్రకం సభ్యునిగా ,తర్వాత పార్టీ పోలిటి బ్యూరో సభ్యునిగా ,2005లో పశ్చిమ బెంగాల్ నుండి మూడుసార్లు రాజ్యసభ సభ్యునిగాఎన్నికయ్యారని తెలిపారు 2015, 2018, 2022 సంవత్సరంలో పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు.

తిరుమలగిరి :సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఎచూరి మృతిపట్ల ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహర్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, మూల సత్తయ్య, కదారి లింగయ్య, మిర్యాల యాదయ్య, బందెల అబ్రహం, తంగళ్ళపల్లి చారి, మిట్టపల్లి లక్ష్మి, నీరుమాల యాకయ్య, సంకెపల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట: సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి లేని లోటు పార్టీకి తీరనిదని ఎస్‌డబ్ల్యు.ఎఫ్ రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఏచూరి అన్ని సౌకర్యాలను వదిలి ముళ్ల బాటను ఎంచుకుని...కడదాకా నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని ధారపోసిన నేత అని కొనియాడారు. ఆర్థిక విశ్లేషకులైన ఆయన మరణం పార్టీ కి తీరని లోటని వారికి కన్నీటి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.



హుజూర్‌నగర్..

మునగాల: సీతారాం ఏచూరి మరణం పార్టీ ప్రజా సంఘాలకు తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, జాన్ వెస్లీ అన్నారు. గురువారం అమరవీరులు స్మారక భవనంలో ఏచూరి చి త్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగు పెట్టారని తెలిపారు.దాదాపు నా లుగు దశాబ్దాల పాటు జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్య వహరించారని కొనియాడారు. ఆ యన చేసిన పోరాటాలు ఎప్పటి కి స్ఫూర్తి దాయకమన్నారు. దేశం లోని ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితులు ప్రస్తావించటంలో ప్ర ముఖ పాత్ర పోషించారని చెప్పా రు.ఆయన మరణం దేశ ప్రజలకు తీరనిలోటన్నారు.వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎం) జి ల్లా కమిటీ సభ్యులు దేవరం వెంక టరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, బుర్రి శ్రీరాము లు,వీరబోయిన వెంకన్న, స్వరా జ్యం, ఎస్కే సైదా, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, సుందరయ్య, నబి సహెబ్, రాజశేఖర్,పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ :ఏచూరి సీతారాం మరణం వామపక్ష పార్టీలకు మరియు దేశానికి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. ఏచూరి వామపక్ష పార్టీలకు ఏచూరి ధృవతార వంటి వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ బద్దం కృష్ణారెడ్డి పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు నంద్యాల రామిరెడ్డి కొండ కోటయ్య జక్కుల రమేష్ జక్కుల రమణ పాల్గొన్నారు.

గరిడేపల్లి : సీతారాం ఏచూరి మృతి బాధాకరం అని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడారు. సీతారాం ఏచూరి ఇక లేడు అనే వార్త జీర్ణించుకోలేక పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమల్ల రామస్వామి తుమ్మల సైదయ్య యానాల సోమయ్య బోయిళ్ళ అర్జున్ అంబటి బిక్షం పఠాన్ మైబల్లి మీసాల మట్టయ్య దోసపాటి భిక్షం దోసపాటి సుధాకర్ బొల్లపల్లి శ్రీనివాస్ నందిపాటి మట్టయ్య బి వెంకయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యలకు నిలయంగా ఉత్తమ్ పద్మావతి కాలనీ

- పదేండ్లుగా డ్రైయినేజీ వ్యవస్థకు నోచుకోని వైనం
- మురుగు నీరు చేరి కంపు కొడుతున్న దుస్థితి
- వర్షం వస్తే విషసర్పాలు, తేళ్లు దోమలు స్వైరవిహారం
- అనారోగ్యం పాలవుతున్న కాలనీవాసులు

నవతెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణంలో ఎక్కడా లేని విధంగా ఎకరం రూ.2 కోట్లకుపైగా వెచ్చించి కొనుగోలు చేసి నిర్మించిన ఉత్తమ్ పద్మావతి కాలనీ ప్రస్తుతం అనేక సమస్యలకు నిలయంగా మారింది. ఇంత ఖరీదైన కాలనీలో నివసించేది కూడా అందరూ ఉద్యోగస్తులు మరియు వ్యాపారవేత్తలే. కోదాడ పట్టణంలో జాతీయ రహదారి పక్కన 40 ఎకరాల విస్తీర్ణంలో 3,000 మందికి పైగా జనాభా నివసించే విధంగా ఉత్తమ్ పద్మావతి కాలనీ ఏర్పడింది. ఈ కాలనీ ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలో 8వ వార్డుగా ఉండడం చేత ఇక్కడి పాలకవర్గం కోదాడ పట్టణ ప్రజలు సేద తీరేందుకు, రెండు ఎకరాల విస్తీర్ణంలో ఎంతో సర్వ సుందరంగా పార్క్‌ని కూడా నిర్మించారు.

గతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేత వంటిపులి గోపయ్య అనే వ్యక్తి ఇక్కడి భూమిని ఎకరం 2 కోట్లకు పైగా కొనుగోలు చేసి మరి, ఈ కాలనిని నిర్మించారు. ఈ కాలనీకి కూడా ఉత్తమ్ పద్మావతి కాలని అని నామకరణం కూడా చేశారు. ఇంత ఖరీదు గల ఈ కాలనిలో డ్రైనేజీ నిర్మాణ వ్యవస్థను మాత్రం మరచిపోయారు. దీంతో ఈ కాలనీలో చిన్నపాటి వర్షానికి ఈ కాలనీ కాస్త జలమయం అయ్యి ఇటు మురుగునీరుతో, అటు వర్షపునీరుతో కలిసి రోడ్లపైకి చేరి జలమయమౌతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద నీరు మరియు డ్రైనేజీ నీరు అంతా ఇళ్ల లోకి చేరడంతో ఆ వరద నీరుతోపాటు.. పాములు, తేళ్ళు, విష పురుగులు ఇళ్ళ లోకి చేరి ప్రాణాన్ని గుప్పిట్లో పెట్టుకొని భయం భయంగా జీవించాలన్సిన దుస్థితి ఈ కాలని వాసులకు నెలకొంది. అంతే కాకుండా ఇక్కడ రెండు ఎకరాల స్థలంలో మున్సిపాలిటీ పార్కు ఉండడం చేత అసాంఘిక కార్యకలాపాలు



జరుగుతున్నాయని, దొంగలు కూడా ఇళ్లలోకి చొరబడి దోపిడీలకు పాల్పడుతున్నారని, ఈ కాలనీకి పోలీసుల రక్షణ కూడా కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యం ప్రమాదాలు..

ఈ కాలనీ జాతీయ రహదారి ప్రక్కన ఉన్నప్పటికీ కాలనీ డెవలప్ కావడం కోసం కట్టకమ్మగూడెం రోడ్డు వద్ద అండర్ పాస్ ఫ్లైఓవర్‌ని కూడా నిర్మించకుండా చేశారని, అందువలన ఎంతో మందికి రోడ్డు ప్రమాదాలు జరిగి మృత్యువాత కూడా పడుతున్నారని కట్టకమ్మ గూడెం ప్రజలు ఇప్పటికీ ఆందోళనలు చేపడుతున్నారు.

పనిచేయని సీసీ కెమెరాలు..

ఉత్తమ్ పద్మావతి కాలని రక్షణ కోసం, సీసీ కెమెరాల ఎర్పాటు చేయాలని కాలని ప్రజలంతా 15 లక్షల రూపాయలు కాలని కమిటీ సభ్యులకు ఇచ్చామని కానీ ఇప్పటికీ వాటి జాడే కనపడడం లేదని కాలని వాసులు అంటున్నారు.

నిద్రమత్తులో మున్సిపాలిటీ అధికారులు

ఉత్తమ్ పద్మావతి కాలనీలో ప్రజలు ఇన్ని సమస్యలతో సతమతమవుతున్నా కానీ, మున్సిపాలిటీ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి, డ్రెయినేజీ సమస్యలను తీర్చాలని అలాగే దోమల బెడద లేకుండా పాములు, తేళ్ళు వివిధ విష పురుగుల నుంచి తమను రక్షించాలని, కాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డ్రెయినేజీ నిర్మిస్తాం: కౌన్సిలర్ రమణ నాయక్



ఉత్తమ్ పద్మావతి కాలనీలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్లు కల్వర్టు నిర్మించామని, డ్రెయినేజీ నిర్మాణం కోసం అంతర్గత రోడ్ల కోసం సుమారు రెండు కోట్ల రూపాయలు నిధులు కావాలని ఎస్టిమేషన్ వేసి మున్సిపాలిటీ అధికారులకు పంపించడం జరిగింది అవి రాగానే కాలనీలో డ్రైనేజీలో నిర్మిస్తామన్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం: లక్ష్మి గృహిణి



కాలనీలో డ్రెయినేజీ లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం ఏ చిన్నపాటి వర్షం వచ్చినా ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలంలో వర్షం నీరు ఆగడంతో దోమలు చేరి అనారోగ్యాల పాలవుతున్నాం. పాములు తేళ్లు వస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలి.

రోగాల బారినుంచి కాపాడాలి: విలాస కవి నరసరాజు (కాలనీ గౌరవ అధ్యక్షులు)



కాలనీలో డ్రెయినేజీ లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము. పార్కులో కొంతమంది యువకులు ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. పార్కుల లైటింగ్ లేదు కాలనీలో దొంగల బెడద ఎక్కువ ఉన్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో డ్రెయినేజీ నిర్మాణంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి రోగాల బారి నుండి కాపాడాలి.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు అనేకమంది తమ ప్రాణాలను అర్పించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాటం కొనసాగించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కొనసాగుతున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శౌర్య యాత్ర గురువారం సూర్యాపేట జిల్లా తుంగుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చేరుకున్న సందర్భంగా భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహానికి,మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగా ఈ ప్రాంతంలో 10 లక్షల భూములను పేదవారికి పంచడం జరిగిందని,4000 మంది అమరవీరుల బలిదానంతో 3000 గ్రామాలు గ్రామ స్వరాజ్యాన్ని సాధించాయని అన్నారు.నిజాం లకు వత్తాసుగా ఉన్న దొరల ఆగడాలను ఎదిరించడం కోసం ఈ ప్రాంతంలో ఉన్న కమ్యూనిస్టు నాయకులు ప్రజలను చైతన్యపరిచి బాంచన్ దొర...... నీ కాలు మొక్కుతా అన్న బడుగు జీవులకు ఆయుధాలు ఇచ్చి తిరుగుబాటు చేయించారని, దానివల్లనే నైజాములు మన ప్రాంతం నుండి పారిపోయారని అన్నారు.కానీ ఇప్పుడున్న బిజెపి పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించి ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం చేశారని మతాలకు రుద్దడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా పాలకులు పేద ప్రజలకు మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడే చట్టాలను రూపొందించాలని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ప్రజా పాలన కొనసాగించాలని, దోపిడిని నివారించే సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,పులుసు సత్యం,స్థానిక నాయకులు తాటి విజయమ్మపల్లా సుదర్శన్, ముత్తయ్య,మల్లయ్య,లింగయ్య,పాపయ్య తోపాటు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, కట్ట నరసింహ ,కళాకారులు పాల్గొన్నారు.

వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాట వారోత్సవాలు



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలో వెలిదండ గ్రామంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ. ఆనాడు కామ్రేడ్ మేదరమట్ల సీతారామయ్య తెలంగాణ సాయుధ పోరాటంలో రహస్య జీవితం గడిపి స్వతంత్ర పోరాటంలో ఎన్నో త్యాగాలు చేశారు. సీతారామయ్య ఈ ప్రాంత ప్రజలకు దున్నేవాడికే భూమి అనే నినాదంతో పేద ప్రజలకు వందల ఎకరాలు తన నాయకత్వాన పంచిపెట్టారు భూస్వాముల, జమీందారుల ఆగడాలకు పెద్ద ఎత్తున పోరాటం చేసి పేదల పక్షాన నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య సుశీల సుధాకర్ యానాల బిక్షమయ్య పుట్టల లక్ష్మయ్య దుర్గయ్య వీరయ్య ప్రసాద్ దుర్గయ్య ఈ సభలో పాల్గొని వెల్దండ గ్రామంలో అమరులైన అమరవీరులు మేదరమెట్ల చిన్న సీతారామయ్య, వంగాల పోతులవీరయ్య, యానాల గోపయ్య, ఈసారపు వీరయ్య, చింతమల నాగయ్య, మంగళగిరి వెంకయ్య, యానాల నరసయ్య, గడ్డం లక్ష్మీ నరసయ్య, కందుల అందిరప్ప, మేదరమెట్ల పెద్ద సీతారామయ్య, మేదరమెట్ల వీరభద్రయ్య, పోటు శేషయ్య, కేశ బోయిన ముత్తయ్య, ములకలపల్లి పుల్లయ్య, దుబ్బ సైదులు, పెద్ద వెంకులు, ఆదూరి సోములు, చనగాని పుల్లయ్య, కారంగుల ముక్కంటి, గండు యాలాద్రి , దూదిపాల గోపయ్య, వేనేపల్లి యాలాద్రి, కందుల బిక్షం, కందుల సుందరయ్య, అలవాల సత్యమయ్య దేవరం పెద్ద మల్సూరు, దేవరం చిన్నమల్సూరు, దేవరం కోటయ్య, ఎలుగురి చిన్న బంగారయ్య అలవాల శేషయ్య, కామల్ల గాబ్రియల్, యాగయ్య మేకల బ్రహ్మయ్య, ఆదూరి ఎల్లయ్య, పుల్లెంల పాపులు, ఆదూరి సాయిలు, గడ్డం ఎలమంచమ్మ యానాల నాగమ్మ, పోటు సీతమ్మ, దేవరం రోశమ్మ, చింత మల్ల ఇన్నాశమ్మ, మామిడి లచ్చమ్మ, జోహార్లు అర్పించారు.

ఎస్సారెస్పీ కాలువల ద్వారా నీళ్లు అందించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల ఎస్సారెస్పీ కాలువ ద్వారా రైతులకు నీళు ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వెలిశాల గ్రామంలో ఎస్సారెస్పీ కాలువ దగ్గర ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు వదలకపోవటం వల్ల మండలంలో కొన్ని వేల ఎకరాల భూములు బీడు భూములుగా మారిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాలువ ద్వారా సరైన సమయానికి రైతులకు నీళ్లు ఇవ్వకపోవడం వల్ల పోసిన నార్లు ఎండిపోయి రైతులు ఏమీ చేయలేని దీన స్థితిలో ఉన్నారని, వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు కదారి లింగయ్య, మూల సత్తయ్య, మిరియాల యాదయ్య, పడమట్టింటి నాగేష్, పానగంటి శీను, తిరుపురాల సోమయ్య, చిత్తలూరు సోమయ్య, నిర్మల యకయ్యా, పాల్గొన్నారు.



'రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం'

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్త దానం చేసి ప్రాణాలను కాపాడుదామని కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీని వా సరావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని గాయత్రి హాస్పిటల్‌లో త్రిపురవరం గ్రామా నికి చెందిన తెల్లాకుల లక్ష్మమ్మకు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో స్వర్ణ భారతి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చారుగండ్ల రాజశేఖర్ రక్తదాతగా నిలిచి 33వ సారి తన రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలిచారన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం



నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ముంపు ప్రాంతాలైన అనంతగిరి మండలం గోండ్రియాల, కోదాడ మండలం తొగర్రాయి, నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురంలను క్షేత్ర స్థాయిలో కేంద్ర అధికారుల బృందం గురువారం పరిశీలించారు. ఈ బృందంలో కల్నల్ కేపీ సింగ్, మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్పలు నియోజకవర్గంలో పర్యటించి వరద ముప్పుకి గురైన ఇండ్లను, వరదలో మునిగిన అలాగే ఇసుక మెటలు పెట్టిన పొలాలను, వరదతో దెబ్బతిన్న విద్యుత్ స్తంబాలను పరిశీలించారు. ఖమ్మం నుంచి వచ్చిన అధికారుల బృందానికి గోండ్రియాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆహ్వానించారు. గోండ్రియాలలో వరదలకు కూలిన గూటి పార్వతమ్మ, గంటు గరతయ్య ఇండ్లని, పాఠశాలలను పరిశీలించారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్ వేదజల్లాలని, యాంటీ లార్వా స్ప్రే చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో 15 రోజులలో 3 సార్లు డోర్‌టూడోర్ ఫీవర్ సర్వే చేయాలని వైద్యాధికారులకు సూచించారు. తదుపరి తొగర్రాయి గ్రామంలో తెగిన రోడ్డు, వంతెనను పరిశీలించారు. దీనిపై ఛాయ చిత్ర ప్రదర్శన ద్వారా జిల్లా కలెక్టర్ గ్రామంలో వరద వల్ల జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారుల బృందానికి వివరించారు. అనంతరం గ్రామంలో వరద బాధిత కుటుంబాలలో మాట్లాడారు. అలాగే వరదతో కూలిన విద్యుత్ స్తంబాలపై, విద్యుత్ సరఫరాపై అధికారులు కేంద్ర అదికారుల బృందానికి వివరించారు. అనంతరం వరదతో మునిగిపోయిన పంటలు, కోతకు గురై ఇసుక మెటలు పెట్టిన పొలాలు పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రైతులు భారీ వర్షం తో వచ్చిన వరద వల్ల తమకి జరిగిన నష్టాన్ని కేంద్ర అధికారులకు వివరించారు. నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద యస్ఎస్పి ఎడమ కాలువకు పడిన గండి ని పరిశీలించారు. పాలేరు రిజర్వాయర్‌లో 9 అడుగులు మేర నీరు ఎక్కువ రావటంతో అవి వెనక్కి వచ్చి గండి పడిందని కలెక్టర్ వివరించారు. వేగవంతంగా కాలువ లైనింగ్ పనులు, గండి పూడ్చటం త్వరగా పూర్తి చేసి ఆయకట్టుకి నీరు విడుదల చేయాలని కేంద్ర అధికారుల బృందం ఇరిగేషన్ అధికారులను ఆదేశించగా వారం రోజుల్లో గండి పూడ్చి నీరు విడుదల చేస్తామని కేంద్ర అధికారుల బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యనారాయణ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఇరిగేషన్ డి ఈ రఘు, తహసీల్దార్లు హిమ బిందు,వాజీద్ అలీ, సరిత,యం పి ఓ పాండు రంగన్న, కార్యదర్శిలు వీర ప్రభాకర్, అవినాష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులను పూర్తిగా ప్రభుత్వమే ఆదుకోవాలి

- రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిగా ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. గురువారం మండలంలోని బూరుగడ్డలో నష్టపోయిన పంట పొలాలను తెగిన చెరువు కట్టను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందానికి తెలంగాణ రైతు సంఘం సీపీఎం నాయకులు నియోజకవర్గంలో పంటల నష్టం, చెరువు కట్టలు, తెగిన విషయాలను బృంద దృష్టి తెచ్చారు. అనంతరం మెమోరాండం అందించారు. నియోజకవర్గంలోని మఠంపల్లి, మేళ్లచెర్వు, చింతలపాలెం హుజూర్‌నగర్ మండలాలకు సంబంధించిన వర నష్టం పోటోలను ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అధికారులు ఎగ్జిబిషన్‌ను తిలకించారు. మెమోరాండం సమర్పించిన అనంతరం సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షుడు శీలం శ్రీను, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పోనసబోయిన హుస్సేన్, రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళి, పాశం వీరబాబు, ఆవుల సైదులు, చందాల బిక్షం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సాగర్ కాల్వకు మరమ్మతులు చేపట్టాలి

- కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

నాగర్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని నడిగూడెం మండలం రామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమ కాలవకు పడిన గండికి మరమ్మతులు చేపట్టి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం స్థానికంగా రైతులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రామచంద్రపురం వద్ద మేజర్ కాలువకు గండిపడి నేటికీ 14 రోజులు అవుతున్నా నేటికీ మరమ్మతులు చేపట్టకపోవడం దారుణం అన్నారు. స్వయంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సంబంధిత అధికారులను మరమ్మతులు చేయాలని ఆదేశించినప్పటికి పనులు మొదలు పెట్ట లేదన్నారు. మేజర్ పరిధిలోని నాట్లు వేసిన రైతులు నీళ్ల లేక ఇంకా పూర్తిస్థాయిలో వరి నాట్లు వేయనీ రైతులు సాగునీటి కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. ముందుగా ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ 14వ కిలోమీటర్ కెనాల్ వద్ద ఏర్పడ్డ చిన్న గండినీ పూడ్చి హుజూర్ నగర్ మండల పరిధిలోని మేజర్ కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు దేవరం ప్రభాకర్ రెడ్డి, రేపాకుల వెంకన్న, వీరస్వామి ,రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, లింగయ్య ,నరసింహ, వెంకటయ్య, వీరయ్య పాల్గొన్నారు.

'పట్టాలిచ్చిన వారికి ఇంటి స్థలాలు ఉంచాలి'



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలో 20 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలను గుర్తించి హుస్నాబాద్‌లో ఇండ్ల స్థలాలను కేటాయించి ఇందిరమ్మ కాలనీగా నామకరణం చేశారని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. గురువారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టాలు ఇచ్చిన వారి ఇంటి స్థలాలను వారికి వదిలేయాలని ప్రభుత్వాధికారులను కోరారు. ఇంటి స్థలాలలో ఇండ్ల నిర్మాణం లేకపోతే చదును చేసి ప్రభుత్వమే జప్తు చేస్తుందని ఎమ్మార్వో తెలిపారని అన్నారు. ఎమ్మార్వో చేసిన ప్రకటన వెనక్కి తీసుకోవాలని కోరారు. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను ప్రభుత్వ ఆధీనం చేసుకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బందెల ఎల్లయ్య, కొత్త లక్ష్మయ్య, పల్లెపాటి జయమ్మ స్వప్న, జానకి రాములు, నరాల శంకర్ పాల్గొన్నారు.

పల్లె దవాఖానాలో వైద్య సేవలపై సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండల పరిధిలోని అనంతారం పల్లె దవాఖానలో అడిషనల్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డా.మనోహర్ బొల్లెపల్లిలో పనిచేస్తున్న పల్లె దవాఖాన వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పి సూపర్ వైజర్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. 39 రిజిస్టర్‌లు నిర్వహించాలని, లైఫ్ స్టైల్ డిసీజెస్ అయినటువంటి బీపి షుగర్ వ్యాధిగ్రస్తులకు నెల నెలవారి మందులు ఇవ్వాలని కోరారు. గర్భిణీ బాలింతలకు, చిన్న పిల్లలకు తప్పనిసరిగా టీకాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ యామిని శృతి, పర్యవేక్షకులు రమాదేవి, పుష్ప, పల్లే దవాఖాన వైద్యులు డా.మురళి, కాంచన, ప్రీతి, నిఖిల్, దివ్య, విజయ సురేష్, వసుద, రమాదేవి పాల్గొన్నారు.

రూ.2లక్షల రైతు రుణమాఫీ డొల్ల !

- అవసరం రూ.31వేల కోట్లు.. విడుదల రూ.18వేల కోట్లే
- అమలుకు నోచుకోని మంత్రుల హామీలు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రూ.2లక్షల రుణమాఫీ డోల్ల పథకంగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమన్నారు. అమలులోకి వచ్చేసరికి కేవలం రూ.18 వేల కోట్లు విడుదల చేసి ప్రభుత్వం తన డొల్లతనాన్ని నిరూపించుకుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొదట్లో తెల్ల రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే పథకం వర్తిస్తుందని చెప్పిన ప్రభుత్వం ప్రతిపక్షాల నుంచి విమర్శలు రావడంతో రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులందరికీ పథకం వర్తింప చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి చేసిన ప్రకటన అమలుకు నోచుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రకటనలు ఎన్ని చేసినా ఫైనల్ వైట్ రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే వర్తింప చేసినట్లు రుజువయింది. రైతులు గ్రామాల్లో తమకు రుణమాఫీ రాలేదని గగ్గోలు పెడుతుండడంతో ప్రభుత్వం, అధికారులు రుణమాఫీ రాకపోవడానికి 31 రకాల సాంకేతిక కారణాలు ఉన్నట్లు చెప్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన రూ.2లక్షల రుణమాఫీ కేవలం 40 శాతం మందికి రైతులకు మాత్రమే వర్తించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో రైతుబంధు జాబితా ప్రకారం.. రైతులు ఉన్నారు.ప్రభుత్వం మూడు విడతలుగా చేపట్టిన రుణమాఫీలో కేవలం 3523 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించింది. ఇప్పటికే 800ల మందికి పైగా రైతులు అర్హత ఉన్నప్పటికీ తమకు రుణమాఫీ వర్తించలేదు అని మండల గ్రీవెన్స్ లో దరఖాస్తులు చేసుకున్నారు.గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కరికి కొత్త రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవు.ఇది తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుకు రణమాఫీకి లింకు పెట్టడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొదటి విడత కింద ప్రభుత్వం జులై 18న విడుదల చేసిన 1లక్ష రుణమాఫీ పథకంలో మండలంలో 1795 మంది రైతులకు రూ.10,28,06,643లు,2వ విడతలో 1008 మంది రైతులకు రూ.10,22,69,710లు, 3వ విడతలు 720 మంది రైతులకు రూ.9,37,05,601లు మొత్తం రూ.29, 87,81,954 లు మాత్రమే మంజూరయాయి. వడ్డీతో కలిపి రూ.2లక్షలకు పైగా అప్పు ఉన్న రైతుల చేత బ్యాంకర్లు తిరిగి డబ్బులు వసూలు చేస్తున్నారు.ఉన్నపై మాపి కాక ఇబ్బందులు పడుతున్న రైతులు బ్యాంకర్లు పెట్టే ఇబ్బందులకు తట్టుకోలేక తిరిగి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.



అర్హత ఉన్న వాళ్ళందరికీ పథకం వర్తిస్తుంది: ఏవో పావని



ఆలస్యమైనా అర్హత ఉన్న వాళ్లందరికీ రుణమాఫీ పథకం వర్తిస్తుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హుల జాబితాను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నాం. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు పథకం వర్తించలేదు. సాంకేతిక కారణాలను అధిగమించి ప్రభుత్వం నిర్ణయాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తాం.

సాగు రైతులందరికీ పథకం వర్తింప చేయాలి: రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం



బ్యాంకుల్లో అప్పులు తీసుకుని భూమి సాగు చేస్తున్న సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతులందరికీ రుణమాఫీ పథకం వర్తింపచేయాలి.రేషన్,ఆధార్ కార్డ్ లింకు లేకుండా పాసుబుక్కు ఆధారంగా పథకం అందజేయాలి. ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ వస్తుంది రైతు భరోసా అందలేదు. రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలి. కొత్త రుణాలు అందజేయాలి.

రేషన్ కార్డు ఉన్నా అప్పు మాఫీకాలే :తుమ్మల శ్రీనివాస్ రెడ్డి- రైతు

భార్యాభర్తలం ఇద్దరం కలిసి తీసుకున్న అప్పు వడ్డీతో కలిపి రూ.3లక్షల చేరుకుంది. రేషన్ కార్డు ఉన్నా 2లక్షలకు పైగా అప్పు ఉందనే కారణంతో మాఫీ చేయలేదు. బ్యాంకు వారు రూ.2లక్షలకు పైన ఉన్న డబ్బులు కడితేనే మాఫీ వస్తుందని చెప్పడంతో అప్పు చేసి కట్టిన. అయినా రెండు లక్షల రుణమాఫీ వర్తించలేదు. ఉన్న అప్పు మాఫీ రాలేదు. కొత్తగా మళ్లీ అప్పు చేశాను. ప్రభుత్వాన్ని నిర్ణయం ఇబ్బందికరంగా ఉంది.

2లక్షల పైసుంటే మాఫీ రాలే: పాలకుర్ల యాదయ్య రైతు

కుటుంబంలో భార్యాభర్తలిద్దరి కలిసి రూ.2లక్షలకు పైన అప్పు ఉంటే రుణమాఫీ కాలేదు. మా భార్య పేరున రూ.1లక్ష 6వేలు, నా పేరున 1లక్ష 35 వేలు మొత్తం 2లక్ష 46వేలు అప్పు తీసుకున్నాం. రెండు విడతల జాబితాల్లో తమ పేర్లు రాలేదు. వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే 2లక్షల పైనున్న రూ.46 వేలు కట్టమన్నారు. కట్టినా 3వ జాబితాలో మాఫీ రాలేదు. గ్రీవెన్స్‌లో దరఖాస్తు సైతం తీసుకోవడం లేదు.



'డిండి'ని పూర్తిచేసి.. సాగునీరందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

డిండి ఎత్తిపోతల పథకం త్వరితగతిన పూర్తి చేసి మండలానికి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో దొంతగాని పెద్దులు అధ్యక్షతన నిర్వహించిన మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీటి వనరులు లేకపోవడంతో మండలం తరచు కరువు గురవుతుందన్నారు. శాశ్వత పరిష్కారం కోసం నక్కలగండి ద్వారా సాగునీరు రాచకొండ వరకు అందించాలన్నారు. రాచకొండ ప్రాజెక్టు నుంచి నారాయణపురం, చౌటుప్పల్, తంగడిపల్లి చెరువులకు నీరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన రుణమాఫీ పథకం అందరికీ ఇప్పటికీ అందలేదన్నారు. రేషన్ కార్డులు లేని రైతులకు రుణమాఫీ అందలేదన్నారు. కనీసం రైతు భరోసా నేటి కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇంకా విధివిధానాల పేరుతో కాలయాపన చేయటం తగదన్నారు.వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతు భరోసాను వెంటనే రైతు ఖాతాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి దోఢ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజుశ్రీనివాస చారి,పార్టీ సీనియర్ నాయకులు సురకంటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ, ఉప్పలపల్లి బాలకృష్ణ,కడతల భిక్షం,పిట్ట రాములు, శివశట్టి లాలయ్య,రావిరాల మల్లేష్, సురిమి కృష్ణ, మల్లెపల్లి లలిత,మాజీ సర్పంచ్ చాడ నరసింహ, వెలిజాల సుందరయ్య,శాఖా కార్యదర్శులు గంగాదేవి భిక్షం,గుంటోజు సుదర్శన చారి, గుండు లింగస్వామి,కుక్కల లింగస్వామి, బొమ్మగోని శంకరయ్య తదితరులు హాజరైనారు.

అన్ని దానాల్లోనూ అన్నదానం గొప్పది

నవతెలంగాణ-బొమ్మలరామారం



అన్ని దానాల కన్నా.. అన్నదాన గొప్పదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డి సరిత, ముకుంద రెడ్డి అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో ఆదర్శ యూత్, స్నేహ యూత్ ఆధ్వర్యంలోని గణేష్ మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడారు. అనంతరం వారికి గణేష్ కమిటీ సభ్యులు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.1.26 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన

ప్రారంభించిన దివిస్ డీజీఎం సుధాకర్ రావు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం దివిస్ కంపెనీ నుండి అంకిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు దాదాపు 2.50 కిలోమీటర్ల వరకు దివిస్ సిఎస్ఆర్ నిధుల నుండి 1 కోటి 26 లక్షల 8 వేల 16 రూపాయలు డాంబర్ రోడ్డు నిర్మాణానికి డీజీఎం పెండ్యాల సుధాకర్ రావు బుధవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. గతంలో దివిస్ కంపెనీ ప్రారంభం నుంచి చౌటుప్పల్ మండలం మరియు ఇతర ప్రాంతాలకు ఇప్పటివరకు ఎన్నో వందలకోట్ల నిధులను సిఎస్ఆర్ ఫండ్ కింద అభివృద్ధి చేశామని డిజిఎం సుధాకర్ రావు అన్నారు. అంకిరెడ్డిగూడెం గ్రామఅభివృద్ధి కోసం ఎంతవరకైనా ఖర్చు చేయడానికి సుధాకర్ రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంకిరెడ్డిగూడెం మాజీ సర్పంచులు ముద్దం సుమిత్రసత్తయ్య గౌడ్ సుర్వి మల్లేష్ గౌడ్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య అంకిరెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి జి.పాండు ఎజిఎం ప్రకాష్ మేనేజర్ ఆర్.నరసయ్య లైజన్ ఆఫీసర్ బి. కే.కుమార్ సీనియర్ ఆఫీసర్ కె.శివప్రసాద్ పాల్గొన్నారు.

రియల్టర్ నిర్వాకం.. పంట కాలువకు గండి

నవతెలంగాణ-వలిగొండ



ఓ రియల్టర్ పొలాలకు సాగునీరు అందించే కాలువకు అడ్డంగా పైపులు వేయడంతో కాలువకు గండిపడి రైతులు నష్టపోయిన ఘటన మండల కేంద్రంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే.. వలిగొండ అక్కచెల్లెళ్ల చెరువుకు తూర్పు భాగంలో ఒక తూము ద్వారా సుమారు 200 ఎకరాలకు సాగునీరు అందించే కాల్వ ఉన్నది. సదరు వ్యాపారి కాల్వ పక్కనే ఉన్న వ్యవసాయ భూమిని కొనుగోలు చేశాడు ఆ స్థలాన్ని దాటి వెళ్లాలంటే కాలువ అడ్డుగా ఉన్నదని అక్రమంగా అధికారుల అనుమతి తీసుకోకుండానే ఆ కాలువలో పైపులు వేసి మట్టి పోశాడు. కాలువ ద్వారా సాగినీలు వచ్చే క్రమంలో నీరు ముందుకు వెళ్లకుండా పైపులు అడ్డంగా ఉండడంతో కాలువకు గండి పడింది. దీంతో రైతుల పొలాల్లో ఇసుక మేటవేసింది. కాల్వ చివరి రైతుల పొలాల్లోకి నీరందని పరిస్థితి నెలకొంది. బుధవారము సంబంధిత రైతులు కాలువ గండి పడ్డచోట నిరసన వ్యక్తం చేశారు. గత వారం క్రితమే అధికారులకు విషయాన్ని తెలియపరచినప్పటికీ ఇప్పటివరకు ఆ కాలువలో ఉన్న పైపులు తొలగించలేదని రైతులు పబ్బు లక్ష్మయ్య ఎండి రషీద్ మోడీ రాములు మైసూర్ శంకరయ్య తదితరులు వాపోయారు.



మదర్ డెయిరీ ఎన్నికల పట్ల కాంగ్రెస్ సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సమితి లిమిటెడ్ మదర్ డెయిరీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లను గెలిపించాలని కోరుతూ హైదరాబాదులోని ప్రమీదా కన్వెన్షన్‌లో సమావేశంలో ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి మదర్ డైరీ డైరెక్టర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని సూచించారు. మదర్ డైరీ డైరెక్టర్లు ఎన్నికతో చైర్మన్ పీఠం కైవసం చేసుకోవచ్చు అన్నారు. ఈ సమావేశము లోభువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేషంలు పాల్గొన్నారు.

చిన్నారుల్లో పోషణలోప నివారణా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే

నవతెలంగాణ-గుండాల



చిన్నారుల్లో పోషణలోప నివారణ చర్యలను పటిష్ఠంగా తీసుకోవాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే అధికారులకు సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను, మందులను, రిజిష్టర్లు భౌతికంగా ఉన్న స్టాక్ వివరాలను, పేషెంట్ల ప్రిస్క్రిప్షన్‌ల పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేకంగా జ్వరసర్వే చేపట్టాలని, వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో అవగాహన చర్యలు చేపట్టాలని ఆరోగ్య కేంద్రం డాక్టర్ యూనస్‌కు సూచించారు. మండలంలోని అనంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి పదవ తరగతి ఫిజికల్ సబ్జెక్ట్ సంబంధించిన డిజిటల్ క్లాస్ లను చూశారు. ప్రక్కనే ఏర్పాటు చేసిన మెడికల్ అస్సెస్మెంట్ క్యాంప్ పరిశీలించారు. తరచూ మెడికల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, అంగన్వాడీ టీచర్ లు స్వప్న, రేణుకలకు సూచించారు. పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కొమ్మాయిపల్లి సబ్ సెంటర్ సందర్శించి వైద్య సేవల పట్ల డాక్టర్ హైమావతిని అడిగి తెలుసుకున్నారు.పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.కొమ్మాయిపల్లి అంగన్వాడీ చిన్నారులతో మాట్లాడారు.చిన్నారులు పాటలు పాడారు.అల్ఫాబెట్ అప్పజెప్పడంతో కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్ జలకుమారి,ఇన్చార్జి ఎంపీఓ ధనుంజయ, అంగన్వాడి సూపర్వైజర్ ఎస్.కె యాకూపాషా బేగం, ల్యాబ్ టెక్నీషియన్ రేఖ పంచాయితీ కార్యదర్శి విజయ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

బూడిద లక్ష్మమ్మ జ్ఞాపకార్థం మెగా ఉచిత వైద్యశిబిరం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలపరిధిలోని దేవాలమ్మ నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కీ.శే. బూడిద లక్ష్మమ్మ మూడో వర్ధంతిని గురువారం ఆమె కుమారులు బూడిద యుగంధర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, డాక్టర్ నరేందర్‌రెడ్డిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా గ్రామంలో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైద్రాబాద్‌లోని ఎల్‌బి.నగర్ బ్రాంచీ, ఎంఎం క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ అందోగస్ గ్రామంలోని వృద్ధులకు కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలతోపాటు క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం ఆమె కుమారులు మాట్లాడుతూ తమ సొంత గ్రామంలోని పేద వృద్ధులకు, మహిళలకు అవసరమైన పరీక్షలతో పాటు వివిధ రకాలైన స్కానింగ్‌లు ఉచితంగా చేయించామన్నారు. ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన మొబైల్ బస్సులో స్కానింగ్ టెస్టులు నిర్వహించామన్నారు. కుటుంబ సభ్యులు లక్ష్మమ్మ స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేందర్‌రెడ్డి, డాక్టర్ స్వామి, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ బి.శశిధర్‌రెడ్డి, డాక్టర్ విజయరావు, డాక్టర్ అయిలయ్య మహదేవ్, డాక్టర్ టీవీ.శ్రీని, డాక్టర్ రవీందర్, మాజీ సర్పంచ్‌లు కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, వర్కాల మహేందర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విజయ్, బాలరాజుగౌడ్, పాల్గొన్నారు.

సేఫ్టీ మోకుల వినియోగంపై గీత కార్మికులకు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో, వలిగొండ మండలాలలోని గీత కార్మికులకు సేఫ్టీమోకులను ఎలా ఉపయోగించాలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ సైదులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు కల్లు గీత వృత్తిలో మెలుకులపై అవగాహన కల్పించారు. వృత్తి నిర్వహించేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పి యాదయ్య, భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కృష్ణయ్య, భువనగిరి మండల అధ్యక్షులు పాండాల మైసయ్య, కార్యదర్శి మట్ట బాలరాజు, వలిగొండ మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం, సంఘం జిల్లా నాయకులు రంగా కొండల్ పాల్గొన్నారు.

సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ నల్లగొండ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శులు నెల్లికంటి సత్యం గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు గురువారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లికించదగ్గ పోరాటం అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎం రాష్ట్ర నాయకులు కే. శ్రీనివాస్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బీ.గాలయ,మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు పొట్ట శంకరయ్య,వీరమల్ల యాదయ్య,పల్లె శేఖర్ రెడ్డి, కొండూరు వెంకటేష్,బద్దుల సుధాకర్,ముత్యాల అంజయ్య పల్లె మల్లారెడ్డి, పల్లె గోపాల్ రెడ్డి,బైకని రాజు,పందుల యాదగిరి, భీమనపల్లి గాలయ్య, తోకల రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

స్వర భారతి రజతోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలోని స్వరభారతి రజతోత్సవంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. స్వర భారతి, పిలుపు, సంస్థ సభ్యులు నిర్వాహకులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వరభారతి పిలుపు సంస్థ వారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువతో సన్మానం చేసి స్వరభారతి 25 సంవత్సరాల దీపికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. స్వరభారతి సంస్థకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహిళలలో సమిష్టితత్వం భాగస్వామ్యం పెంపుదల పాలన సామర్థ్యాలను ప్రోత్సహించడం, ఆర్థిక స్వేచ్ఛపై దృష్టి పెట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ ద్వారా పరస్పర సహాయ సహకారాలను అందించుకోవడం పొదుపు పరపతి ద్వారా ఆర్థిక స్వలంబన సాధించడం మహిళల సమస్యలను గుర్తించడం పరిష్కారం కోసం ప్రయత్నించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆలేరు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో.. ఏచూరి చిరస్థాయిగా నిలిచిపోతారు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్



చౌటుప్పల్

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశ ప్రజల గుండెల్లో సీపీఐ(ఎం) ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిరస్థాయిగా నిలిచిపోతారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. సీతారాం ఏచూరి మరణవార్త తెలియగానే చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల నాయకులతో కలిసి గురువారం మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారిపై సీతారాం ఏచూరి అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ మార్క్సిస్టు మేధావి, కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణించడం తీరని లోటు అన్నారు. ఉమ్మడి యుపీఎ 2 కేంద్ర ప్రభుత్వంలో ఉమ్మడి ప్రణాళికలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం రూపుదాల్చడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. సమాచార హక్కు చట్టం రూపుదాల్చడంలో ఏచూరి పాత్ర ఉందన్నారు. గిరిజనులకు అడవులపై అటవీ హక్కుల కోసం 170 చట్టం చేయడంలో ఏచూరి కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ నుండి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికై రాజకీయ పార్టీలకతీతంగా అందరి మన్ననలు పొందిన మహా నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. బ్రాహ్మణీయ కుటుంబంలో పుట్టిన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అంకితభావంతో పనిచేసిన మహానాయకుడు ఏచూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్.డి.పాషా, గుంటోజు శ్రీనివాస్‌చారి, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, నాయకులు తడక మోహన్, పల్లె మధుకృష్ణ, గోశిక కరుణాకర్, గోపగోని లక్ష్మణ్, ఉష్కాగుల శ్రీను, కొండె శ్రీశైలం, బత్తుల దాసు, ఎమ్.డి.ఖయ్యుమ్, తొర్పునూరి మల్లేశ్, సప్పిడి



చౌటుప్పల్‌లో..

రాఘవరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చింతకింది పాండు, జంగిలి మహేశ్, రత్నం శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, ఎల్కరాజు మహేశ్, వీరమల్ల యాదయ్య, తడక చంద్రశేఖర్, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సీపీఐ నాయకులు నివాళి అర్పించారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటంకు జిల్లా కార్యదర్శి గోదశ్రీరాములు పూల మాల వేసి కమ్యునిస్ట్ ఉద్యమం కు ఆయన చేసిన సేవలను కోనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, నాయకులు బబ్బురి శ్రీదర్, కల్లెపల్లి మహేందర్, పెరబోయిన మహేందర్ పేరబోయిన పెంటయ్య, గోపగాని రాజు ఆరే పుష్ప తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: సీతారాం ఏచూరి అకాల మృతి పట్ల సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ, బీబీనగర్ మండల కమిటీలు విప్లవ జోహార్లు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ మాట్లాడుతూ మార్క్సిజం పట్ల అపారమైన పట్టున్న గొప్ప సైద్ధాంతిక వేత్త అని అన్నారు. వారి అకాల మృతి ప్రపంచవ్యాప్తంగా దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీలకు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిపిఎం నాయకులు ఓవల్ దాస్ హరికృష్ణ ,మంద కిరణ్ కుమార్, మునావత్ అశోక్, పబ్బతి యాదగిరి, ఓవల్ దాస్ భాను, పొన్నం మల్లేష్, బాలయ్య ,పురుషోత్తం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ: సీతారాం ఏచూరి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు శీలం స్వామిలు అన్నారు. మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి,నాయకులు వేముల లక్ష్మయ్య,చింతల



బీబీనగర్‌లో..

నర్సింహ,పోలేపాక గణేష్,బత్తుల వెంకటేశం,సీఐటీయూ పట్టణ నాయకులు సింగారపు వెంకటేశం, ఈతాప శ్రీనివాస్,మేకల మల్లేశం, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్ల నరేందర్, సాయికుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: సీతారాం ఏచూరి తన జీవితాన్ని అంతా కమ్యూనిస్ట్ సిద్ధాంతాల కోసం దార పోసి, సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా,ఆర్థిక అసమానతలపై పోరాడుతూ..పేదల పక్షాన దేశస్థాయిలో గళంవిప్పిన మహోన్నత వ్యక్తి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాజగోపాల్‌రెడ్డి అన్నారు.

మోటకొండూర్: ఏచూరి మృతి చాలా బాధాకరమని వారి మృతికి సీపీఐ(ఎం) మండల కమిటీ తరఫున విప్లవ జోహార్లు తెలియజేస్తున్నామని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, చిన్న బత్తిని రోమన్, భోగ రమేష్, కొమ్మగాని దశరథ, కొల్లూరు సుధాకర్, బైరపాక సర్వయ్య, దుంప సుదర్శన్, చీరాల ఉపేందర్, వడ్డెబోయిన మహేందర్, వంగపల్లి సాయిలు, చెరుకు అనిల్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | సెప్టెంబర్ 13, 2024 | www.navatelangana.com

పీహెచ్‌సీలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద, డాక్టర్ వాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్ మరియు డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ టీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అవుట్ పేషెంట్(ఓపీ) సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, ల్యాబ్ సేవలు, ఫార్మసీ సేవలు, స్టాక్ వివరాలను, మరియు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. డాక్టర్ విజయ్ ని, స్థానిక వైద్య సిబ్బందిని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పేషెంట్ లకు అందుబాటులో అన్ని వైద్య సేవలను అందించాలని, అన్ని రకాల హెల్త్ ఇండికేటర్స్ ఇంప్రూవ్ చేయాలని కోరారు. స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి 30 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసినందుకు గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య ఆధ్వర్యంలో పద్మశాలి చేనేత కార్మికులు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం నర్సింహా, గోశిక రవి, నర్సింహా, మిర్యాల గోవర్ధన్, గడ్డం జయశంకర్, జెల్ల వెంకటేశం, బడుగు అంజయ్య, కర్నాటి శ్రీశైలం, గోశిక వినయ్‌కుమార్, అంజయ్య, జనార్ధన్, రవి, దాసు, ప్రభాకర్, రఘు, వెంకటేశం పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వండి మహాప్రభో..!

- 09 నెలలుగా జీతాలు ఇచ్చే వారే లేరు..
- బాల సదనం చైల్డ్ లైన్ కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ సిబ్బంది కష్టాలు..
- ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయి దయనీయ పరిస్థితిలో కుటుంబాలు..
- ఇక పని చేయలేం అని వదిలేస్తున్న కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు..

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అందరినీ ఆదుకునే శాఖలోని ఉద్యోగులే ఆదరణ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా శిశు సంక్షేమ శాఖలోని బాల సదానం,చైల్డ్ లైన్ కాంట్రాక్ట్ ,అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి 9 నెలల నుంచి జీతాలు రావడం లేదు. దీంతో కుటుంబాలలో పూట గడవని పరిస్థితి ఏర్పడింది.వీటితో పాటు అనాథ పిల్లలను,ఇంకా ఇతరత్రా పిల్లల కేసులను చూడడానికి డిపార్ట్మెంట్ లో బాల సదనం వెహికిల్స్ డ్రైవర్లకు 10 నెలలుగా జీతాలు రాక దయనీయ పరిస్థితులలో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లాల్లో 1098 చైల్డ్ హెల్ప్ లైన్ సెంటర్లలో మొత్తం 264 మంది సిబ్బంది కి సైతం గత 9 నెలలుగా జీతాలు రావడం లేదు.ఆపదలో ఉన్న పిల్లలను రక్షించేందుకు వెళ్తుండగా ఇచ్చే నామ మాత్రపు రవాణా ఖర్చులు కూడా గత 12 నెలలుగా పెండింగ్ లో పడిన పరిస్థితి నెలకొంది.

అనాథ పిల్లలకు అండగా..రాష్ట్రవ్యాప్తంగా కొత్త జిల్లాల ఆవిర్భావం తర్వాత జిల్లాకి ఒక కొత్త బాలసదనం ఏర్పాటు చేయడం జరిగింది.వీటిలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 264 మంది పనిచేస్తున్నారు. ఒక్కో బాల సదనంలో సిడబ్ల్యూఓ చైల్డ్ వేల్ ఫేర్



ఆఫీసర్, కౌన్సిలర్, ఇద్దరు హెల్పర్లు, వాచ్ మెన్, వంట మనిషి, అకౌంటెంట్, పార్ట్ టైం ట్యూషన్ టీచర్లు పని చేస్తున్నారు.సిడబ్ల్యూఓ చైల్డ్ వేల్ ఫేర్ ఆఫీసర్ రెగ్యులర్ ఎంప్లాయి కాగా మిగిలిన ఉద్యోగులను కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించారు.ఐదు నుంచి 12 ఏండ్ల వయస్సు గల బాలికలకు ఉచిత వసతితో పాటు విద్యను అందించేలా చూడడంతో పాటు వాటిలో చేరేందుకు అర్హులైన బాలికలు జిల్లాల్లో ఎక్కడైన ఉంటే సామాజిక సేవ చేసే వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థల వ్యక్తులు ఎవరైనా శిశు సంక్షేమశాఖ అధికారులకు సమాచారం అందిస్తే వారు ఈ ఆశ్రమాలలో చేర్పించి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తారు.వీరికి ఉన్న అర్హతను బట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 రేషియోలో జీతలను చెల్లిస్తారు. అయితే గత 09 నెలలుగా బాల సదనం లో పని చేస్తున్న ఉద్యోగులకు జీతల్లేక ఇబ్బందులు పడుతున్నారు.

చైల్డ్ లైన్ ఉద్యోగులకు సైతం..

ఆపదలో ఉన్న సమయంలో చైల్డ్ లైన్ 1098 లో పని చేస్తున్న సిబ్బందికి సైతం జీతాలు లేక అల్లాడుతున్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న వీరిలో ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్, కౌన్సిలర్, 03 చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైసర్స్, 03 కేస్ వర్కర్స్ ఈ విభాగంలో పని చేస్తున్నారు. బాల సదనం ఉద్యోగులతో పాటు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సైతం 09 నెలలుగా జీతల కోసం ఎదురు చూస్తున్నారు. వీరితో పాటు బాల సదనం వెహికిల్స్ డ్రైవర్ లకు కూడా జీతాలు లేకపోవడంతో అప్పు చేసి కుటుంబాన్ని పోషించాల్సిన పరిస్తితి ఏర్పడింది. దీంతో కుటుంబాలు ఆర్థికంగా కష్టాలు పడుతున్నాయి. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అనాథ పిల్లల కోసం పని చేసే సిబ్బందిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సెంటర్లు అనాథలుగా మారాయి.దీంతో మొత్తం 579 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని వాపోతున్నారు.

కరోనా తర్వాత మారిన పరిస్థితి..

కరోనా కంటే ముందు బాల సదనం కు వివిద స్వచ్ఛంద సంస్థల నుండి, ఇతర దేశాల నుండి అనేక రకాలుగా వీటికి ఫండ్స్ వస్తుండగా కరోనా తర్వాత బాల సదనం ల పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వల నుండి బడ్జెట్ లో పెద్దగా నిధులు కేటాయించకపోవడంతో దాతల విరాళాల మీదే ఆధార పడాల్సి వస్తుంది. దీనికి తోడు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో చాలా మంది ఉద్యోగాలను వదిలేయాల్సి వస్తుందని కొంతమంది ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా వంట మనుషులకు తక్కువ జీతాలు ఉండడం, సమయానికి జీతాలు రాకపోవడంతో బాల సదనం లో చేరేందుకు విముకత చూపుతున్నారు.ఈ క్రమంలో వాచ్ మెన్, టీచింగ్ స్టాఫ్ లతోనే పిల్లల కొరకు వంట చేయాల్సి వస్తుందని సిబ్బంది తెలుపుతున్నారు.ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం సమయానికి ఉద్యోగులకు జీతలను అందించాలని బాల సదనం, చైల్డ్ లైన్ సిబ్బంది వేడుకుంటున్నారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అమరవీరుల కుటుంబ సభ్యులను ఘన సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి నైజం సర్కార్‌కు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో సుమారు నాలుగువేల మంది రైతులు అమరుల య్యారన్నారు ఆ పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భీమిరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి గ్రామానికి చెందిన కామ్రేడ్ తోట్ల మల్సూరు ,బొజ్జ మంగయ్య, కొత్తపెల్లి వెంకటరెడ్డి, సామ రామచంద్రయ్య బత్తుల లింగయ్య లాంటి అనేకమంది సాయుధ పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈ గ్రామం నాటి సాయుధ పోరాటానికి ఒక దళ కమాండర్ ని సుమారు పదిమంది దళ సభ్యులను ఇచ్చిన ఘనత గ్రామానికి ఉన్నదని గుర్తు చేశారు ఆనాటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఈ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ నేటికీ చెక్కుచెదరకుండా ఉందని ప్రతి ఎంపీటీసీ ఎన్నికలలో సిపిఎం పార్టీని గెలిపించడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారం కమ్యూనిస్టు పై ఉన్న నమ్మకం నేటికీ యువత ఎర్రజెండానే మొయ్యడం ఆదర్శనీయమని గుర్తు చేశారు. ,నేడు మతతత్వ బిజెపి కి చరిత్ర తెలియక వక్రీకరిస్తుందన్నారు ఈ కుట్రలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కమిటీసభ్యులు కందాల శంకర్ రెడ్డి ,పులుసు సత్యం, మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్, తోట్ల లింగయ్య ,కూసు సైదులు, శాఖ కార్యదర్శి గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,బాణాల వెంకట్ రెడ్డి ,తిరుమలేష్ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ పట్టణ కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చెయ్యాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. సంవత్సర కాలంగా రోడ్డు వెడల్పు పనులు నత్త నడకన సాగుతుండటంతో పట్టణ ప్రజలతో పాటు, వివిధ గ్రామాల నుండి పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం, పాలకులు మారిన, పనుల్లో వేగం పెరగలేదని, అస్తవ్యస్థంగా ఉన్న రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు వెంటనే, రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చెయ్యాలని కోరారు. మోత్కూర్ నుండి క్రపాయపల్లి వరకు కూడ రోడ్డు నిర్మాణంలో జాప్యం మూలంగా, ప్రమాదాలు జరిగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి త్వరగా రోడ్లు పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు

నవతెలంగాణ-నేరేడుచర్ల

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు ఉద్యమానికి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ , మండల కార్యదర్శి సిరికొండ శీను అన్నారు. సీతారాం ఏచూరి మరణానికి సంతాపంగా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఆయన చిత్రపటానికిపూలమాలాలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంకు తిరుపతయ్య, నీల రామ్మూర్తి, కొండపల్లి వరలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ శ్రీను, ఎడ్ల సైదులు, బుల్లెపల్లి శ్రీను, గుర్రం యేసు, కోదాటి సైదులు, మిరియాల అంజి, మడుపు దేవయ్య, రాంబాబు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 8 వవార్డు 11 వ వార్డు ఇంటింటికి మున్సిపల్ చైర్మెన్‌బచ్చలకూరి ప్రకాష్ 8వ వార్డు కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుని మనుగడకు చెట్లు ఎంతో ఆధారపడతాయని మొక్కల సంరక్షణ వాటిని కాపాడడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యతగా ఉండాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, ఎస్.కె నజీర్, శివలక్ష్మి ,సైదులు, ఎస్కే జానీ ,శ్రీను, కొదమగుండ్ల నగేష్ ,రాంబాబు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

22న రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సౌత్ సెంట్రల్ రైల్వే లో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల అమలు చేయాలని బోనస్ చెల్లించాలని అన్ని రకాల కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే రాష్ట్ర సదస్సులు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్యలు పిలుపునిచ్చారు. గురువారం నల్గొండ రైల్వే స్టేషన్ లో తెలంగాణ రైల్వే క్యాజువల్ , కాంట్రాక్ట్, ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు కార్మికుల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనాలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్ ప్రసుతి సెలవులు, సాంఘిక భద్రత సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్టర్లు మారిన కార్మికులందరినీ కొనసాగించాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే స్విపింగ్ కార్మికులు సముద్రాల యాదమ్మ, సైదమ్మ, కొమ్ము కోటేశ్వరి, సైదులు, నాగలక్ష్మి ,పార్సెల్ కార్మికులు బి రవి, భాస్కర్, ప్రభాకర్,రాజా, శారద, కాంట్రాక్ట్ ఎలక్ట్రిషన్ కార్మికులు బి అజయ్, కే సాయికుమార్, ఎన్ వీరబాబు, కే శివకుమార్, గార్డెన్ వర్క్ సోమనబోయిన పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించాలి

నవతెలంగాణ-క్లాక్ టవర్

ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం డిమాండ్ చేశారు. ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణ పరిధిలోని వివిధ పాఠశాలలను సందరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే డీఏ ప్రకటించాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సి కమిటీ నివేదికపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి ఫిట్మెంట్ తో అమలు చేయాలని, అదేవిధంగా ఈ కుబేర్ పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ నల్లగొండ వాయిస్ అఫ్ తెలంగాణ టీచర్ పత్రిక మాజీ కన్వీనర్ ఎస్ నాగిరెడ్డి గారు, టౌన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి నరేష్, సంధ్యారాణి, వెంకట్ రెడ్డి, యాలాద్రి, అన్సారి, సురేందర్,యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ వర్కర్స్ ,నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-చండూరు

కాంట్రాక్ట్ వర్కర్స్ ,నాన్ పర్మినెంట్ ఎంప్లాయిస్ సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళన పోరాట కార్యక్రమాలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారంమండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. పరిశ్రమలలో వివిధ రకాల పేర్లతో అనేక రూపాల్లో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. చట్టబద్ధంగా కనీస వేతనాలు ఇతర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయకుండా 12 గంటలు పని చేయిస్తున్నారని, ఓవర్ టైం పేరుతో అదనంగా శ్రమ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 20 నుండి 26 వరకు అధికారులకు వినతి పత్రాలు, సమస్యలపై ముద్రించిన కరపత్రాల పంపిణీ, వివిధ సంస్థలలో గ్రూప్ మీటింగ్స్, సదస్సులు జరుపాలని, ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ మహాధర్నా ,30న చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో చిట్టిమల్ల లింగయ్య,మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌ఉపాధ్యక్షులునల్లగంటి లింగస్వామి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పున్న వేదావతి,కే.శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలల్లో నేడు 2024 అసెంబ్లీ ఎన్నికల ఓటర్ జాబితా ద్వారా వార్డుల వారీగా విభజించిన గ్రామపంచాయతీ ఓటరు జాబితాను గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీలలో ప్రచురణ చేసిన తర్వాత ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని కలిసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యదర్శులు ఓటర్ల నుంచి అభ్యంతరాలు తీసుకునేందుకు అందరూ అందుబాటులో ఉండాలని వెల్లడించారు.

విష జ్వరాల నుంచి ప్రజల ఆరోగ్యాలను రక్షించాలి

నవతెలంగాణ -చింతపల్లి

విష జ్వరాల నుండి ప్రజల ఆరోగ్యాలను రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు గురువారం చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోవిరాట్ కాలనీ ఆ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ అనేక గ్రామాలలో విష జ్వరాలు ప్రబులుతున్న వాటి నివారణకు చర్యలు చేపట్టడంలో సర్కారు విఫలమైందని విమర్శించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నరు. విరాట్ కాలనీ గ్రామ శాఖ కార్యదర్శిగా పోలోజీ బ్రహ్మం కమిటీ సభ్యులు మోహన్ భిక్షమాచారి శ్రీనివాసచారి రాజు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శిగా వుడుగుండ్ల రాములు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

టాప్రా ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

టాప్రా ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మ్యాక్సివిజన్ శ్రీ మహాలక్ష్మి కంటి ఆసుపత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్టు టాప్రా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్ పై ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు చేస్తారని, ఆరోగ్యశ్రీ కార్డు వున్న సాధారణ వ్యక్తులకు కూడా ఉచిత కంటి పరీక్షలు ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ కు ఎంపిక చేయబడిన వారిని నల్లగొండ నుండి హైదరాబాద్ కు ఆసుపత్రి యాజమాన్యం వారేవారి వాహనంలో ఉచితంగా తీసుకొని వెళ్లి ఆపరేషన్ అయిన తర్వాత తిరిగి నల్లగొండకు చేరుస్తారని పేర్కొన్నారు. కావున విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- చండూరు

అమెరికా పర్యటనలో రాహుల్‌గాంధీ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను విమర్శిస్తూ, ప్రతిసారి భారతీయులను అవమాన పరిచే విధంగా మాట్లాడే విధానాన్ని ఖండిస్తూ గురువారం బీజేపీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సెంటర్ లో నిరసన ర్యాలీ, దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం రాష్ట్ర నాయకులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్,ఉపాధ్యక్షులు కటకం నరేష్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సామ వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సిరిసన వాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో డీఈఓ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల

మండలం లోని గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యా సమస్యలను ప్రస్తావిస్తూ పాఠశాల అభివృద్ధిలో మీరు భాగస్వాములై పాఠశాలని భివృద్ధి చేసుకోవాలని, అదే విధంగా పదవ తరగతి పిల్లలలో నైపుణ్యత పెంచి జిపిఎ ను పెంచాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పరిశీలన చేసి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందే విధంగా చూడాలని ఇనచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్ రావు,రాంరెడ్డి, అబ్దుజల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్వి టీవీఎస్ మొదటి వార్షికోత్సవం

- న్యూ జూపిటర్ 113 సిసి నీ లాంచ్ చేసిన ఇన్‌చార్జి ఆర్డీవో
- వచ్చేనెల 15 వరకు ప్రతి కొనుగోలుపై ఎల్ఈడి టీవీ ఉచితం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ఆర్వి టీవీఎస్ మొదటి వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డీవో ఐ. లావణ్య టీవీఎస్ న్యూ జుపిటర్ 113సిసి మోటారు వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం జనరల్ మేనేజర్ మాకమల్ల శివకుమార్ మాట్లాడుతూ షో రూమ్ లో అతి తక్కువ ధరలో గొప్ప మైలేజీతో, సరికొత్త ఫీచర్స్ తో జిల్లా ప్రజలకు వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు కొనుగోలు చేసే ప్రతి వాహనంపై 14, 999 రూపాయల విలువచేసే స్మార్ట్ టీవీ ని ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ఎండి. పీ. చైతన్య రెడ్డి, నెట్వర్క్ మేనేజర్ యాదగిరి సర్వీస్ మేనేజర్ ఇంద్రసేన, టీవీఎస్ సిఎస్ కంపెనీ ప్రాతినిధులు విశాల్ విక్రమ్ సింగ్, సునీల్, ఆర్ ఎం మురళీకృష్ణ, ఎంఎం రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరద బాధిత ప్రాంతాల్లో కేంద్ర కమిటీ బృందం పరిశీలన

నవతెలంగాణ-హుజుర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను తెగిపోయిన కాల్వలను చెరువు కట్టలను కేంద్ర కమిటీ బృందం ఐఏఎస్ అధికారి రాకేష్ మీనా, మేయర్ కన్సల్, డాక్టర్ శశివర్ధన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. హుజూర్నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో నల్లకట్ట చెరువు వద్ద వ్యవసాయ శాఖ ఇరిగేషన్ శాఖ, పంచాయతీరాజ్ అధికారులు దెబ్బతిన్న కాలువ కట్టలు, చెరువు కట్టలు రహదారుల పరిస్థితిని కేంద్ర కమిటీ బృందానికి వివరించేందుకు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. స్థానిక రైతులు ప్రజలు కేంద్ర కమిటీ బృందానికి పంటలు నష్టపోయి ఇండ్లు కూలిపోయి రోడ్లు తెగిపోయి మా బ్రతుకులు దుర్భరంగా మారాయని ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర కమిటీ బృందానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బురుగడ్డ పీఏసీసీఎస్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఈఈ రామకిషోర్, ఏడిఏ రమావత్ రవి, ఇరిగేషన్ డి.ఈ బిక్షం, అధికారి స్వర్ణ పంచాయతీరాజ్ ఎస్ఐ ముత్తయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడ టౌన్

ఎల్ఐసీ కోదాడ బ్రాంచ్ నూతన కమిటీని గురువారం సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గుణశేఖర్, డిఎస్ రఘుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వి.విజయశంకర్ ప్రధాన కార్యదర్శిగా బి.కన్నయ్య మహిళా కమిటీ కార్యదర్శిగా సువర్ణ రాణి, ఉపాధ్యక్షులు ఉపేందర్ రావు, కోశాధికారి శ్రీనివాస్, డివిజన్ కమిటీ సభ్యునిగా ప్రసాద్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గుణశేఖర్, కార్యదర్శి డి ఎస్ రఘులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం నాయకులు బాలస్వామి, విజయ శంకర్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

4వ సారి తెరుచుకున్న సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లు

- 10గేట్ల ద్వారా నీటి విడుదల
- సాగర్ జలాశయానికి 1,24,943క్యూసెక్కుల వరద ప్రవాహం

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం పెరగటంతో గురువారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 80,900 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో నాగార్జునసాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లను ఎన్ఎస్పీ అధికారులు మూసివేశారు. ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాలలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటం ఎగువ జలాశయాలన్ని ఇప్పటికే నిండుకుండల మారడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విసుదల చేస్తుండటంతో ఒక్క సారిగా సాగర్ జలాశయం కు వరద ప్రవాహం పెరగటంతో గురువారం మధ్యాహ్నం తిరిగి డ్యామ్ 10 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సీజన్లో గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేయడం 4వ సారి కావడం విశేషం.శ్రీశైలం జలాశయం నుండి 1,24,943 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి చేరుతుంది.దీనితో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.90 అడుగులవద్ద నీరు నిల్వవుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 311.7462 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,110 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9387 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 3246 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 1,24,943 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

డాక్టర్ల కొరతను తీర్చేందుకు కృషి

- జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లాలోని వైద్య విధాన పరిషత్ కింద ఉన్న ప్రభుత్వాస్పత్రుల్లో డాక్టర్ల కొరత తీర్చేందుకు కృషి చేస్తానని జిల్లా వైద్య విధాన పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన స్థానిక ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో కోదాడ, హుజూర్నగర్, నడిగూడెం తో పాటు తుంగతుర్తి ఆసుపత్రులు ఉన్నాయని అన్నారు.ఈ ఆస్పత్రిలో డాక్టర్ల కొరత ఉందని తెలిపారు. డాక్టర్ల కొరత విషయాన్ని తాను ఎప్పటికప్పుడు అధికారులకు విన్నవించడంతోపాటు ప్రభుత్వానికి డాక్టర్ల కొరత విషయంపై ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డాక్టర్ల నియామకం కోసం రిక్రూట్మెంట్ చేసిందని త్వరలో ఈ ఆస్పత్రుల్లో డాక్టర్ల ను నియమించనున్నట్లు తెలిపారు. అంతేకాక డిఎంహెచ్వో పరిధిలో ఉన్న డాక్టర్లను కొంతమందిని తమ ఆసుపత్రులకు కేటాయించాలని కోరుతూ కలెక్టర్కు కూడా విన్నవించినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఉన్న సిబ్బంది అందుబాటులో సూచించారు ,సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈసమావేశంలో ఆసుపత్రి సూపర్డెంట్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

నేటి నుండి విద్రోహ దినంగా జరపండి

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందరి డేవిడ్ కుమార్

నవ తెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

నేటి నుండి 17 వరకు విద్రోహ దినంగా జిల్లా వ్యాప్తంగా జరపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మందరి డేవిడ్ కుమార్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభు భూస్వాముల, జాగీర్ దారుల, దేశముఖ్ల ద్వారా నిరంకుశ పాలను కొనసాగుతున్న సమయంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా పోరాటాలు పెల్లుబికాయన్నారు. దొరలకు,వారి గుండాలకు వ్యతిరేకంగా గుతపల సంఘం ఏర్పాటు చేసి సుమారు 3 వేల గ్రామాలను విముక్తి చేసి భూస్వాముల నుండి 10 లక్షల భూమిని పేదలకు పంపకం చేశారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వాడవాడనా గ్రామ గ్రామాన సెప్టెంబర్ 17 విద్వజనం సభలను జరపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు,పోలేబోయిన కిరణ్, వి. నరసింహారావు , పెద్దింటి అశోక్ రెడ్డి,బండి రవి, నర్సిరెడ్డి, వినోద్ రెడ్డి, మందడిశ్రీధర్ లింగయ్య, రామనర్సయ్య పాల్గొన్నారు.

గురుగావ్ జిల్లా అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను

హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురుగావ్ జిల్లా పరిశీలకులుగా, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి జాతీయ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించడంతో, గురుగావ్ జిల్లా లోని బాద్షాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా వర్ధన్ యాదవ్ నామినేషన్ దాఖల్ ప్రక్రియలో చామాల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 20 రోజులు ప్రచార కార్యక్రమంలో ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొనే విధానం, ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలను వర్ధన్ యాదవ్ కు వివరించినట్లు తెలిపారు. ముందుగా ఎంపీ చామల కిరణ్ కుమార్రెడ్డి ఈ సందర్భంగా వర్ధన్ యాదవ్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దేశం గొప్ప మేథావిని కోల్పోయింది

- **సీతారాం ఏచూరి మరణం వామపక్ష వాదులను శోకసంద్రంలో ముంచింది**
- **సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్**

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



భువనగిరిఅర్బన్

మరణం సీపీఐ(ఎం) మరియు వామపక్ష వాదులకు శోక సంద్రాన్ని మిగిల్చిందని, దేశం గొప్ప మేథావిని కోల్పోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక జగ్జీవన్ రావ్ సెంటర్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో నివాళులు అర్పించి వారు మాట్లాడారు. భారతదేశ రాజకీయాలలో అపర మేధావిగా వెలుగొంది, ఉత్తమ పార్లమెంట్ సభ్యులుగా భారతదేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చూపి, వామపక్ష ఉద్యమాలకు కీలక పాత్ర పోషించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకురావడంలో సీతారాం ఏచూరి పాత్ర కీలకమని వారు అన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏషాల అశోక్ మాట్లాడుతూ వామపక్ష ఉద్యమాలను బలోపేతం చేయడంలో నేటితరం కమ్యూనిస్టులకు ఆదర్శ నాయకుడిగా నిలిచిన సీతారాం ఏచూరి మరణం ప్రజా పోరాటాలకు తీరని లోటని వారు అన్నారు. ఈ సంతాప సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు మాయ కృష్ణ, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, నాయకులు గద్దె నరసింహ ,కోమటిరెడ్డి చంద్రారెడ్డి, ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, బోడ భాగ్య, పల్లెర్ల అంజయ్య, కొండ అశోక్, కొండమడుగు నాగమణి, వనం రాజు, బందెల ఎల్లయ్య, మాటూరి కవిత, ఓవల్ దాస్ అంజయ్య, గునుగుంట్ల శ్రీనివాస్, దండు పద్మారావు, వడ్డేపోయిన వెంకటేష్, ఎండి సలీం, చింతల శివ, అన్నంపట్ల కృష్ణ, వల్లబుదాసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట

రామన్నపేట: కమ్యూనిస్టు యోధులు సీతారాం ఏచూరి చిత్రపటానికి మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్లో గురువారం ఆ పార్టీ నాయకులు నివాళులర్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆయన అన్నారు. ఏచూరి ఆశయ సాధనకు ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, నాయకులు బోయిని ఆనంద్, కల్లూరి నగేష్, కందుల హనుమతు, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, మేడి గణేష్, అంబటి మల్లారెడ్డి, మెట్టు శ్రవణ్, మునికుంట్ల లెనిన్, గుండాల బిక్షం, మల్లేశం, ఆముద అంజనేయులు, భావాండ్లపల్లి సత్యం, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్

ఆలేరుటౌన్ : సీతారాం ఏచూరి అకాలమరణంతో ఆలేరు మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ మండల పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో పట్టణ, మండల కార్యదర్శులు ఎంఎ ఇక్బాల్, దూపటి వెంకటేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్, సీఐటీయూ మండల కన్వీనర్ ఎం రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు, గణగాని మల్లేశం, వడ్డేమాన్ బాలరాజ్, మొరిగాడి అజయ్,అశోక్, భువనగిరి గణేష్, చెక్క పర్శ రాములు ,రాజు,రాచమల్లు,సిద్దులు,నవీన్,బర్ల సిద్దులు, ప్రసాద్ పాల్గొన్నారు.

అలాగే.. సీతారాం ఏచూరి మరణం పట్ల కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సీతారాం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జాతీయ స్థాయికి ఎదిగిన అతికొద్ది మంది తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమైనదని సీఎం అభిప్రాయపడ్డారు.

భువనగిరి: సీతారాం ఏచూరి.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గత నవంబర్ 26న భువనగిరిలో జరిగిన సీపీఐ(ఎం) ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణంలోని సాయిబాబా గూడి నుంచి వినాయ చౌరస్తా వరకు ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రాహానికి పూమాల వేసి నివాళ్ళర్పించి మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను చైతన్యం చేశారు. స్థానిక స్థానిక న్యూ వివేరాలో ఏర్పాటు చేస్తే నార్త్ ఇండియన్ వంటకాలు ఏర్పాటుతో అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు తినేటివి తనకు వద్దని తనకిష్టమైన మసాలా దోశ, పొంగలిని అడిగి తెప్పించుకున్నారని గుర్తు చేసుకున్నారు.



నల్లగొండ కలెక్టరెట్

నల్లగొండ కలెక్టరెట్: ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం భిక్షం అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు విమల గణేష్ జంజరాల సైదులు, పోకల సుశీల, జంజరాల ఉమ, కోట్ల గోవర్ధన్ రెడ్డి, మాలి అశోక్ రెడ్డి, జానయ్య, శరత్, ఝాన్సి, శివప్రసాద్, కాశీరాములు, శంకర్ పాల్గొన్నారు.

ఆగిఉన్న లారీల్లో డీజిల్ చోరీ

నవతెలంగాణ-బొమ్మలరామరం

రోడ్డు పక్కన నిలిపిన రెండు ఇసుక లారీల నుంచి రెండు వందల లీటర్ల డీజిల్ చోరీ ఘటన బొమ్మలరామరం మండలంలోని చీకడిమామిడి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చీకడిమామిడి గ్రామాని ప్రధాన రహదారి పక్కన నిపిన ఉన్న రెండు లారీల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు డీజిల్ దొంగిలించారు. కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్టు ఎస్సై శ్రీశైలం తెలిపారు.

అంగన్వాడీలో పోషణ అభియాస్

నవతెలంగాణ-బొమ్మలరామరం

మండలంలోని బోయిన్పల్లి, చందుతండా, గ్రామములో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం సూపర్ వైజర్ అన్వరున్నిస బేగమ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ ఆరోగ్య పోషణ దినము నిర్వహించారు.గ్రామములో గర్భిణిలు, బాలింతలు, పిల్లల తల్లులకు, పోషకాహారం, బాల్యభివృద్ధి, పరిశుభ్రతపై అవగహన కల్పించారు. అనంతరం పిల్లల బరువులను చూశారు. సిజనల్ వ్యాధిలపైన పరిశుభ్రత పాటించాలని దోమతెరలు వాడాలని అందరికీ అవగహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజ, అంగన్వాడీ టీచర్ స్వరూప, బాలమని,గర్భిణిలు, బాలింతలు, పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ అవకాశం బీర్లకు ఇవ్వాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 అధికారికంగా జరిగే జేండా ఆవిష్కరణ అవకాశం ప్రభుత్వ విప్గా ఉన్న బీర్ల అయిలయ్యకే ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. శుక్రవారం గుట్టలో ఆయన విలేఖరులతో మాట్లడూతూ గత ప్రభుత్వం లో ప్రభుత్వ విప్ లే జిల్లా కెంద్రలలో జేండా ఆవిష్కరణ చేసే వారని ఇప్పుడు కాంగ్రెస్ అదికారం లోకి వచ్చాక మండలి చైర్మేన్ తో జేండా ఆవిష్కరణ చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైన పాత సంస్కృతి ని కోనసాగించాలన్నారు. అవసరమైతే గుత్తా సుఖేందర్ రెడ్డి కి వేరే జిల్లా లో అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ నాయకులు బబ్బురి శ్రీదర్, కల్లెపల్లి మహెందర్, పెరబోయిన మహెందర్ పేరబోయిన పెంటయ్య, గోపగాని రాజు ఆరే పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పోలీస్ స్టేషన్కు నూతన సబ్ ఇన్స్పెక్టర్గా వచ్చిన రజనీకర్కి, వాసవి పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి పరపతి సంఘం అధ్యక్షుడు సముద్రాల ఐడియా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్, సభ్యులు సముద్రాల రవి, తోట ప్రశాంత్, బేలేదే సంతోష్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండల పరిధిలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు సర్దార్ మైసయ్య (63) అనారోగ్యంతో మృతిచెందగా.. ఆయన కుటుంబానికి పిఏసిఎస్ చందుపట్ల బ్యాంకు తరపున రూ.30 వేల ఆర్థిక సహాయం చైర్మెన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్ రెడ్డి, నల్ల లక్ష్మి శంకరయ్య, సంఘ సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ్మా, గాజరాజు సత్తయ్య, సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ- చింతపల్లి

కాంగ్రెస్ పార్టీపైన, కాంగ్రెస్ వ్యక్తుల పైన ఎవరైనా దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ జిల్లా నాయకులు జటావత్ హరినాయక్ అన్నారు. గురువారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పైన, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల పైన, ఎవరైనా దుష్ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. రైతు రుణమాఫీ కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైందని, ఇంత గొప్ప రుణమాఫీ రాష్ట్ర చరిత్రలో దేశ చరిత్రలో ఎక్కడ జరగలేదన్నారు. త్వరలోనే రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు వస్తాయని, ఏ ఒక్కరూ అధైర్య పడొద్దన్నారు. అనంతరం గ్రామానికి చెందిన అలంపల్లి సంతోష, నక్కల గోని సత్తయ్య లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ,మాజీ ఉప్ప సర్పంచ్ నక్కన గోని పరమేష్, మల్లేష్, జంగయ్య, వెంకట్ రెడ్డి, శివ, శ్రీను, శ్రీను,రూప్ సింగ్, విజయ్, కృష్ణ, కుమార్ పాల్గొనడం జరిగింది.

వరద బాధితులకు విరాళం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులకు సహాయార్థంగా హౌస్ ఫర్ ప్రేయర్ ప్రార్ధన బృందం సేకరించిన రూ.10వేల విరాళాన్ని సామాజిక వేత్త ధీరావత్ హన్యానాయక్ గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్రావును కలిసి అందదేశారు. కార్యక్రమంలో విశ్వాస పరిచర్య చైర్మన్ రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు బుల్లాడ్స్ ఏర్పాటు చేసిన ఎస్సై

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి హైవే రహదారిపై రోజురోజుకు జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాలు నివారించేందుకు తన వంతు కృషిగా ఎస్సై రామ్మూర్తి రహదారిపై మూడు చోట్ల స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించి రోడ్డుపై వేగ నియంత్రణ సూచిక బుల్లాడ్స్ ను ఏర్పాటు చేయించారు. సందర్భంగా పట్టణంలోని సాగర్ హైవే రోడ్డుపై చిన్న అడిచర్లపల్లి గ్రామ సమీపాన, పెండ్లిపాకుల క్రాస్ రోడ్ వద్ద, స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా రహదారిపై మూడు చోట్ల వేగ నియంత్రణ బుల్లాడ్స్ను ఏర్పాటు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎస్సై గారు చేస్తున్న కృషికి సీఐ ధనుంజయగౌడ్, వాహనదారులు ప్రజలు ఎస్సై రామ్మూర్తికి అభినందనలు తెలుపుతున్నారు.

సమగ్ర యజమాన్య పద్ధతుల ద్వారానే అధిక దిగుబడులు

- **గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త నరేష్**

నవతెలంగాణ-నూతనకల్

రైతులు సమగ్ర వ్యవసాయ యజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడులు పొందాలని గడ్డిపల్లి కె వి కె శాస్త్రవేత్త డి నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలువురి రైతుల పలు పంటలను పరిశీలించి మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిలో వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటోమైసిన్ 0.4 గ్రా . లీటర్, ఆకు చుట్టు పురుగు, కాండంతొలుచు పురుగుకి కార్టప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. లీటరు వాటర్ కి, వాడాలని వివరించారు. కేవీకే మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే - గడ్డిపల్లి శాస్త్రవేత్తలు ఎ. కిరణ్ మరియు డి.ఆదర్శ్ , ప్రొఫెషనల్ జి.సంతోష్, రైతులు రాజ బహుదూర్ రెడ్డి, వై .చంద్రశేఖర్, సత్యనారాయణ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హుజూర్నగర్

హుజూర్నగర్ కోదాడ ఎల్ఐసి బ్రాంచ్ నూతన కమిటీ ఎన్నిక సమావేశం గురువారం జరిగింది సికింద్రాబాద్ అధ్యక్ష కార్యదర్శులు గుణశేఖర్ డి.ఎస్ రఘుల సమక్షంలో నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అధ్యక్షుడిగా విజయ శంకర్ ప్రధాన కార్యదర్శిగా బీ కన్నయ్య మహిళ కార్యదర్శిగా సువర్ణ రాణి ఉపాధ్యక్షులుగా ఉపేందర్ రావు కోశాధికారిగా శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా ప్రసాద్ బాబును ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎల్ఐసి సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గుణశేఖర్ డి ఎస్ రఘులు మాట్లాడుతూ ఎల్ఐసిలో 1996 ప్రకటన ప్రకారం ఎంపికైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం విడుదల చేసిన మేము నెంబర్ 57 ప్రకారం 2012-13 లో ఉద్యోగం పొందిన వారికి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా పోరాటం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు బాలస్వామి విజయ శంకర్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

బుద్ధవనంలో టూర్గైడ్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనం (బుద్ధిస్ట్ థీమ్ పార్క్)లో అక్టోబర్ నెలలో వారం రోజుల పాటు టూర్ గైడ్ల కోసం శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణా పర్యాటకాభివృద్ధి సంస్థ, మేనేజింగ్ డ్కెరెక్టర్, మరియూ బుద్ధవనం ప్రత్యేకాధికారి, ఎస్. ప్రకాశ్రెడ్డి తెలిపారు. పర్యాటక రంగ నిపుణులతో బుద్ధవనంలో జరిగే ఈ శిక్షణా శిబిరంలో పాల్గొనే ఆసక్తిగల స్థానిక రిట్కెర్డు (విశ్రాంత) ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువకులు, బుద్ధవనం ప్రతినిధి డి.ఆర్.శ్యాంసుందరరావును (90100 51177లో) సంప్రదించి, ఈ నెల 15వ తేదీలోపు తమ దరఖాస్తులను సమర్పించాలని, శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించబడుతుందని, చివరిరోజు జరిగే పరీక్షలో పాసైన వారికి సర్టిఫికేట్లు బహూకరించబడతాయని, ఆ తరువాత బుద్ధవనంలో పర్యాటక బృందాలకు నిర్ణయించిన రుసుముపై తమ సేవలను అందించే వీలు కలిపిస్తామని ప్రకాశ్రెడ్డి తెలిపారు.

రైతులకు నష్టపరిహారమివ్వాలి

నవతెలంగాణ- చివ్వెంల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల పంట నీటమునగడంతో రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని తక్షణమే ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... వరదల వల్ల వేలాది ఎకరాల వరి పొలాలు నేటికి నీట మునిగి ఇసుక మేటలు పెట్టి ఉండడం, పత్తి పంట జాలుపట్టి పంట చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలను వాగ్దానం చేసి అరకొర అమలు చేసి చేతులు దులుపుకోవాలని ప్రయత్నిస్తుందని ఆరోపించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **డీఎంహెచ్ఓ శ్రీనివాస్**

నవతెలంగాణ-పెద్దవూర

సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ రికార్డులను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల సమయం, వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నందున జిల్లా వ్యాప్తంగా పీహెచ్ సీలతో పాటు పల్లెదవాఖానాల్లో తేలుకాటు, పాముకాటు మందులతో పాటు అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జనవరి నుంచి ఆగస్టు వరకు వరకు ఆసుపత్రులలో ప్రసవాలు గురించి ఆరా తీశారు. ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ



ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారి ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది వైద్యాధికారి నగేష్, సూపర్ వైజర్ సువర్ణ కుమారి, సూపర్ వైజర్లు,సిబ్బంది ఉన్నారు.

ప్రైవేట్ ఉపాధ్యాయుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

- **రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్**



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రైవేట్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీఎస్ యుటీఎఫ్ కార్యాలయంలో టీపీటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జె. నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సీనియర్ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ,నాన్-టీచింగ్ సిబ్బందిని కార్మికులుగా గుర్తించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వారికి గుర్తింపు కార్డులు, భీమా, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ గ్రాట్యుటీ వంటి సదుపాయాలు కల్పించాలడంతో పాటు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం 20 నుండి 30 సంవత్సరాలుగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్, దోసపాటి వీరయ్య,నాగమణి,శ్రీనివాస్, సోమరాజు, సైదిబాబు,దుర్వాసు,డాక్టర్ పృథ్వీరాజ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామపంచాయతీ ఆవాస గ్రామం తోకల వారి గూడెం గ్రామ వాస్తవ్యులు తోకల సైదమ్మ భర్త రాజయ్య సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 32,500 ఈరోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్ దేవులపల్లి శంకరాచారి మాజీ సర్పంచ్ చింతమల్లసైదులు గజ్జల కోటేశ్వరరావు మండల కాంగ్రెస్ నాయకులు భారీ సోమయ్య రేఖ సైదులు నవీన్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్లో ఉన్న గాంధీ విగ్రహాన్ని పరిశీలించి నూతన గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ఏర్పాటు చేసేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్రెడ్డి పరిశీలన చేశారు. మున్సిపల్ కమిషనర్ రామానుజులా రెడ్డి, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు కూర వెంకటేష్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, సోమయ్య కౌన్సిలర్లు కోళ్ల దుర్గాభవాని గంగాధర్, పడిగేల ప్రదీప్ రేణుక, సలావుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కుక్కదువు సోమయ్య, దేవరకొండ నరసింహ చారి, కాకునూరి మహేందర్, పాల్గొన్నారు.

బేస్ బాల్రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ రురల్

మండలంలోని అవంతీపురంలో గల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న కలకంటి శివ, వుట్ల రుత్విక్ విద్యార్థులు బేస్ బాల్రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.నవీన్కుమార్ తెలిపారు. ఈనెల 13న నిర్మల్లో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొనే విద్యార్థులను ఆయన అభినందించారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసహరించుకోవాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు రహీం షరీఫ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు. మతస్వేచ్ఛలో జోక్యం చేసుకోవద్దు అన్నారు. వక్ఫ్ చట్ట సవరణ పేరుతో వక్ఫ్ బోర్డు స్వతంత్రతను దెబ్బ తీస్తుందన్నారు. ఈ చట్టం మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కు మైనార్టీ ముస్లింల హక్కులను కాలరాయొద్దన్నారు. వెంటనే చట్టసవరనను ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

నవతెలంగాణ-మోతె



ఈ నెల 13నుండి 17వ తారీకు వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు .గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో చర్లపల్లి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శౌర్య యాత్ర తెలంగాణ సాయుధ పోరాట కేంద్రాల్లో నిర్వహిస్తున్నమన్నారు. ఈనెల 15 నుండి గ్రామాల్లో గ్రామ శాఖలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు .అక్టోబర్ నెలలో మండల మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ములుకూరు గోపాల్ రెడ్డి మండల కమిటీ సభ్యులు కిన్నర పోతయ్య బుడదలింగయ్య భానూతు లచ్చిరాం గుగులోతు కృష్ణ దోసపాటి శ్రీను పాల్గొన్నారు.